Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో.. ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
PRAJA TELEVISION The People's Favour
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు. నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 25 | సంచిక : 164 | హైదరాబాద్ | శుక్రవారం 20 జూన్ 2025 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

## మెట్రో ఫేజ్–2 మంజూరు చేయండి

### కేంద్ర మంత్రి ఖట్టర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి వినతి

- బ్రిటన్ మాజీ ప్రధాని బ్లెయిర్‌తో ముఖ్యమంత్రి భేటీ
- 'తెలంగాణ రైజింగ్ విజన్'పై బ్లెయిర్ సంస్థతో ఎంవోయూ



ప్రజాతీర్పు ప్రతినిధి, దిల్లీ

హైదరాబాద్ మెట్రో ఫేజ్–2 ప్రాజెక్టుకు సత్వరమే అనుమతి మంజూరు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌కు విజ్ఞప్తి చేశారు. సీఎం గురువారం ఇక్కడ కేంద్రమంత్రిని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. "వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో 76.4 కిలోమీటర్ల పొడవైన మెట్రో రెండోదశ అవసరం చాలా ఉంది. రూ.26,269 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉమ్మడిగా చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం

- మిగతా 2వ పేజీలో



## బనకచర్లపై దిల్లీ పోతాం.. కేంద్రంతో మాట్లాడుకుంటాం

### పోరాటమెందుకు? ప్రాజెక్టులు కట్టి నీరు తీసుకెళ్తే ఎవరొద్దన్నారు?

- ఆంధ్ర, తెలంగాణ బాగా వాడుకున్నా.. చెరో 200 టీఎంసీలే
- మిగిలిన నీరంతా వృథాగా సముద్రంలోకే
- ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో వ్యవహరిద్దాం.. తెలుగు రాష్ట్రాల్ని అభివృద్ధి చేసుకుందాం
- విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాతీర్పు ప్రతినిధి, అమరావతి

'బనకచర్లపై పోరాటం ఎందుకు? ప్రాజెక్టులు కట్టి నీరు తీసుకోండి.. ఎవరొద్దన్నారు? మేం కట్టుకోవద్దన్నామా? దీనిపై రెండు రాష్ట్రాల వారూ దిల్లీ పోతాం.. కూర్చుని మాట్లాడతాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. 'గోదావరిలో నీటిని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉపయోగించుకుంటున్నాయి. నాకు తెలిసినంతవరకు విభజన చట్టంలో ఉన్న పోలవరం తప్ప.. మిగిలినవన్నీ అనుమతి రాని ప్రాజెక్టులే. వాటికి చట్టబద్ధతపై కేంద్రంతో మాట్లాడుకుందాం' అని చెప్పారు. గురువారం ఆయన అమరావతి సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. సముద్రంలోకి వృథాగా పోయే నీటిని వాడుకుంటే నష్టం ఎలా అవుతుందని ప్రశ్నించారు. 'కాళేశ్వరం ప్రాజెక్టు కట్టేటప్పుడు మేం అభ్యంతరం చెప్పలేదు. పైన ఉండే తెలంగాణ

- మిగతా 2వ పేజీలో



## పచ్చజెండా ఊపింది రేవంతే

### కేసీఆర్ హయాంలో ఎపెక్స్ కౌన్సిల్‌లో బనకచర్లపై చర్చే జరగలేదు

- ఏటా 3 వేల టీఎంసీలు సముద్రంలోకి వృథాగా పోతున్నాయని చెప్పింది సీడబ్ల్యూసీనే
- వాటిలో 1,950 టీఎంసీలు తెలంగాణకు కేటాయించాలని కేసీఆర్ డిమాండ్ చేశారు: మాజీ మంత్రి హరీశ్‌రావు

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

తెలంగాణ నీళ్ల విషయంలో రాజీపడి.. బనకచర్లకు పచ్చజెండా ఊపింది రేవంత్‌రెడ్డే అని భారాస సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. చంద్రబాబుకు ఆయన దాసోహం అవుతున్నారని, ఇది తెలంగాణకు ద్రోహం చేయడమేనని ధ్వజమెత్తారు. రాష్ట్ర హక్కులను చంద్రబాబుకు,

- మిగతా 2వ పేజీలో

# బనకచర్లను నిలువరించాలి

### ఎపెక్స్ కౌన్సిల్ అనుమతి లేకుండానే ఏపీ ముందుకు వెళ్తోంది

- ట్రైబ్యునల్ తీర్పులో వరద, మిగులు జలాల ప్రస్తావనే లేదు
- జలశక్తి మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌ల ఫిర్యాదు
- త్వరలో ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశం.. కేంద్ర మంత్రి హామీ ఇచ్చారన్న ఉత్తమ్
- న్యాయం జరగకుంటే సుప్రీంకోర్టుకైనా వెళ్తామని వెల్లడి



ప్రజాతీర్పు ప్రతినిధి, దిల్లీ

"జలవివాదాల విషయంలో తెలంగాణకు సంపూర్ణ న్యాయం చేస్తాం. పోలవరం–బనకచర్ల ప్రాజెక్టుపై త్వరలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేసి చర్చిస్తాం" అని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ హామీ ఇచ్చినట్లు తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఇదే అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ గురువారం మధ్యాహ్నం కేంద్రమంత్రి పాటిల్, ఆ శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీలను కలిసి ఫిర్యాదు చేశారు. "గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం చెబుతోంది. గోదావరి

- మిగతా 2వ పేజీలో

# భీకర యుద్ధం

### ఇజ్రాయెల్ ఆస్పత్రి, స్టాక్ ఎక్స్ఛేంజ్ భవనంపై ఇరాన్ క్షిపణులు

ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య యుద్ధం భీకరంగా మారుతోంది. బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం కడపటి వార్తలందేవరకు ఇరు దేశాల్లో యుద్ధ నష్టాలతో బీభత్సం కనిపించింది. ఇజ్రాయెల్‌లోని మౌలిక సదుపాయాలే టార్గెట్‌గా ఇరాన్.. అణు కార్యక్రమాలు, క్షిపణి యూనిట్లే లక్ష్యంగా ఇజ్రాయెల్ పరస్పరం క్షిపణి దాడులు జరిపాయి.

- టెల్‌అవీవ్ శివార్లలో నష్టం.. ఒక్కరోజే 200 మందికి పైగా క్షతగాత్రులు
- ఇరాన్‌లోని అరాక్ భారజల ప్లాంట్‌పై ఇజ్రాయెల్ దాడులు
- నటాంజ్ అణుకేంద్రంపైనా.. ఇరాన్ క్రిప్టో కరెన్సీ ఎక్స్ఛేంజ్‌పై సైబర్ దాడి
- రూ. 785 కోట్లను కొల్లగొట్టిన ఇజ్రాయెల్ హ్యాకర్లు
- మిల్లీమీటర్ దూరంలో అణు విధ్వంసం.. రష్యా హెచ్చరిక
- ఇరాన్ దాడి భయంతో పశ్చిమాసియాలో అమెరికా వెనక్కి: రాయిటర్స్

2









## జస్టిస్ వర్మను తొలగించడమే మేలు

### ఆయన దుర్వర్తన రుజువైంది సుప్రీంకోర్టు త్రిసభ్య సంఘం

ప్రజాతీర్పు ప్రతినిధి, దిల్లీ

ఇంట్లో కాలిపోయిన నోట్ల కట్టలు వెలుగు చూసిన ఉదంతంలో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను తొలగించడమే మంచిదని సుప్రీంకోర్టు నియమించిన విచారణ కమిటీ అభిప్రాయపడింది. దిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఆయన ఉన్నప్పుడు అధికార నివాసంలో

- మిగతా 2వ పేజీలో

## మావోయిస్టులకు సహకరించినట్లు ఆధారాలేంటి?

### వారిపై కేసులేం నమోదు కాలేదు కదా..!

ఫోన్ల అక్రమ ట్యాపింగ్‌పై ప్రభాకర్‌రావుకు సిట్ ప్రశ్నలు



ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) విడతలవారీగా విచారిస్తోంది. ఇప్పటికే మూడు విడతలుగా విచారించగా.. గురువారం నాలుగోసారి సుదీర్ఘంగా మాట్లాడింది. ఉదయం 11 గంటల సమయంలో సిట్ కార్యాలయానికి చేరుకున్న ఆయన్ను ఎనిమిదిన్నర గంటలకుపైగా ప్రశ్నించింది. 2023 శాసనసభ ఎన్నికలకు ముందు రాజకీయనేతలు, ఐఏఎస్‌లు,

- మిగతా 2వ పేజీలో

## పేదల కలలు నెరవేర్చడమే లక్ష్యం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. వాసాలమర్రిలో ఇళ్ల పట్టాల పంపిణీ

ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల కలలు నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని రెవెన్యూ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత గ్రామమైన యాదాద్రి భువనగిరి జిల్లా వాసాలమర్రిలో గురువారం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో

- మిగతా 2వ పేజీలో



# బనకచర్లను నిలువరించాలి

(మొదటి పేజీ తరువాయి)



ట్రిబ్యునల్ తీర్పులో వరదజలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదు. ఏపీ పునర్విభజన చట్టం-2014 ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడైనా కొత్త ప్రాజెక్టు కట్టాలనుకుంటే ముందుగా ఆ నదీ యాజమాన్య మండలి, సీడబ్ల్యూసీ, జలశక్తి మంత్రి, ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఆధ్వర్యంలోని ఎపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి అనుమతి పొందాలి. కానీ, బనకచర్ల విషయంలో ఏపీ వీటన్నింటినీ ఉల్లంఘిస్తోంది. వరదజలాల ఆధారంగా ఆ ప్రాజెక్టు చేపడుతున్నామంటున్న ఏపీ ప్రభుత్వ వాదన అభ్యంతరకరం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ముందుకెళ్లకుండా చూడాలి. దాని ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టును తిరస్కరించాలి.

సీడబ్ల్యూసీ సాంకేతిక సలహామండలి అనుమతులు పొందకుండానే వరదజలాల పేరుతో పోలవరం కింద పురుషోత్తపట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టింది. గోదావరి ట్రిబ్యునల్ తీర్పునకు అతీతంగా పోలవరం డిజైన్లను మార్చింది. పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడుతోంది. మేం అభ్యంతరాలు లేవనెత్తినా పనులు మాత్రం కొనసాగిస్తూనే ఉంది. జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరంలో నిబంధనల ఉల్లంఘన జరగకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కేంద్రమంత్రి పాటిల్‌కు వివరించారు. అనంతరం ఆ చర్చల సారాంశాన్ని సీఎం సమక్షంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విలేకర్లకు వెల్లడించారు. "గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు గురించి మాకున్న ఆందోళనను కేంద్ర మంత్రి సీఆర్‌పాటిల్‌కు సుదీర్ఘంగా వివరించాం. ఇది గోదావరి జల వివాద ట్రిబ్యునల్-1980కి, ఏపీ పునర్విభజన చట్టం-2014కి వ్యతిరేకం అని చెప్పాం. ఈ ప్రాజెక్టుకు అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక, పర్యావరణశాఖలు వేగంగా అడుగులు వేయడం తెలంగాణ ప్రజలు, రైతాంగంలో ఆందోళన రేకెత్తిస్తోందన్న విషయాన్ని కేంద్రమంత్రికి వివరించాం. తప్పనిసరిగా మా ఆందోళనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకున్నాకే.. తదుపరి అడుగు వేస్తామని ఆయన చెప్పారు. ఇప్పటివరకూ బనకచర్ల ప్రాజెక్టు డీపీఆర్ తమకు అందలేదని వాళ్లు స్పష్టం చేశారు" అని ఉత్తమ్ వివరించారు.

### తెలంగాణ 1,500 టీఎంసీలు వాడుకోవడానికి అనుమతిస్తే ఓకే

"తెలంగాణలో 1.50 కోట్ల ఎకరాలకు నీరందించేలా గోదావరిలో 1,000, కృష్ణాలో 500 కలిపి.. 1,500 టీఎంసీలు ఉపయోగించుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) ఇచ్చి, దానికి కేంద్రం కూడా ఆమోదం తెలిపితే.. ఏపీ బనకచర్ల సహా ఏ ప్రాజెక్టులు నిర్మించుకున్నా తెలంగాణకు అభ్యంతరం లేదని కేంద్రమంత్రికి చెప్పాం. పోలవరం-బనకచర్ల లింక్ ద్వారా కాకుండా.. ఇచ్చంపల్లి-నాగార్జునసాగర్ అనుసంధానం ద్వారా పెన్నా పరీవాహక ప్రాంతానికి ఏపీ సర్కారు నీరు తీసుకెళ్లాలనుకుంటే దానిపై చర్చించడానికి మేం సిద్ధం అని తెలిపాం. ఈ రెండు ప్రతిపాదనలనూ పక్కన పెట్టి బనకచర్లపై ముందుకెళ్లడం చట్టవిరుద్ధమవుతుంది కాబట్టి దాన్ని నిలువరించాలని కోరాం. అందుకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ.. అతి త్వరలో ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశం ఏర్పాటు చేసి అన్ని విషయాలూ చర్చిస్తామని హామీ ఇచ్చారు. కేంద్రమంత్రితో చర్చలు గంటసేపు మంచి వాతావరణంలో జరిగాయి. తెలంగాణకు అన్యాయం చేయబోమని, తప్పనిసరిగా రాష్ట్ర ప్రయో జనాలను కాపాడతామని సీఆర్ పాటిల్ స్పష్టం చేశారు.

### వెంటనే జలాలు, నిధులు కేటాయించండి

ఇదే సమయంలో తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు సత్వరం ఇవ్వాలని విజ్ఞప్తి చేశాం. రాష్ట్రంలో మేం అనేక ప్రాజెక్టులు వేగంగా నిర్మించాలనుకుంటున్నాం. కానీ అనుమతుల కోసం మేం చేసిన దరఖాస్తులను చాలా నిదానంగా, ఆంధ్రప్రదేశ్ ప్రతిపాదనలపై వేగంగా నిర్ణయం తీసుకొనే ప్రక్రియ కొనసాగుతున్నట్లుగా భావిస్తున్నామని కేంద్రమంత్రికి చెప్పాం. ఇలాంటి చర్యల ద్వారా రెండు రాష్ట్రాల మధ్య ఇబ్బందికర పరిస్థితులు తీసుకురావొద్దని కోరాం. పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు వెంటనే చేయాలని అడిగాం. గంగ, యమునా నదుల ప్రక్షాళనకు నిధులిచ్చినట్లుగానే మూసీ నది పునరుజ్జీవ కార్యక్రమానికి సాయం చేయాలని ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరారు.

### కృష్ణా ట్రిబ్యునల్ తీర్పు వెంటనే వెలువడేలా చూడండి

కృష్ణా జలవివాద ట్రిబ్యునల్-2 తీర్పు త్వరగా వెలువడేలా చూడాలని కేంద్రమంత్రిని కోరాం. ఇంత సుదీర్ఘంగా అనిశ్చిత పరిస్థితి కొనసాగించడం మంచిది కాదని, ట్రిబ్యునల్ త్వరగా తన పనిముగించేలా చూడాలని కోరాం" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు. కేంద్రం నుంచి సరైన స్పందన లేకపోతే కోర్టుకు వెళ్తారా?.. అన్న ప్రశ్నకు బదులిస్తూ.. "తెలంగాణ ప్రయోజనాలను కాపాడటంలో మేం వెనుకాముందూ ఆలోచించం. రాష్ట్ర ప్రయోజనాలే మాకు సర్వోత్కృష్టం. న్యాయం జరగకుంటే దీనిపై సుప్రీంకోర్టుకు వెళ్లడానికి వెనుకాడం" అని ఉత్తమ్ స్పష్టం చేశారు.

# మెట్రో ఫేజ్-2 మంజూరు చేయండి

(మొదటి పేజీ తరువాయి)



సిద్ధంగా ఉంది. ఇది కార్యరూపం దాలిస్తే నగరంలో రాకపోకలు వేగంగా సాగుతాయి. రహదారులపై రద్దీ తగ్గుతుంది. పర్యావరణ, సుస్థిరాభివృద్ధికి ఇది ఎంతో దోహదం చేస్తుంది. కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ సూచనల మేరకు డీపీఆర్‌లో అవసరమైన సవరణలు చేసి సమర్పించాం. ఈ ప్రాజెక్టుకున్న అత్యవసరతను దృష్టిలో ఉంచుకొని ఇతర శాఖల నుంచీ అవసరమైన అనుమతులు ఇప్పించండి" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రికి విన్నవించారు. సీఎం రేవంత్‌రెడ్డి తన ఢిల్లీ పర్యటనలో యునైటెడ్ కింగ్‌డమ్ మాజీ ప్రధానమంత్రి టోనీబ్లెయిర్‌తో భేటీ అయ్యారు. 1997-2007 మధ్య యూకే ప్రధానిగా పనిచేసిన అనంతరం రాజకీయాల నుంచి వైదొలగిన బ్లెయిర్.. టోనీబ్లెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ ఛేంజ్ (టీబీఐజీసీ)ను స్థాపించారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల నాయకులకు విజన్, వ్యూహాల రచన, వాటి అమలులో సహకరించడం దీని లక్ష్యం. ఇలా భారత్‌లోని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు సహకరించడానికి బ్లెయిర్ ఢిల్లీకి వచ్చిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆయనతో భేటీ అయ్యారు. సుమారు గంటపాటు జరిగిన ఈ సమావేశంలో.. 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యంలోని కీలకాంశాలను బ్లెయిర్‌కి ముఖ్యమంత్రి వివరించారు. ఈ విధానపత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ రెండో వార్షికోత్సవమైన డిసెంబరు 9న విడుదల చేయబోతున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యాల గురించి వివరించారు. రైతులు, యువత, మహిళల ఆర్థికాభివృద్ధితోపాటు, మానవాభివృద్ధి సూచికలను మెరుగుపరిచేందుకు తీసుకుంటున్న చర్యల గురించి చెప్పారు. రాష్ట్రాన్ని పట్టణ, శివారు, గ్రామీణ జోన్లుగా విభజించి సూక్ష్మప్రణాళికలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికలను బ్లెయిర్ అభినందించారు. భారత్ ఫ్యూచర్‌సిటీ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీల గురించి ఆయన ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. 'తెలంగాణ రైజింగ్ విజన్' రూపకల్పనతోపాటు, దాని అమలులో పాలుపంచుకోవడానికి టీబీఐజీసీ, తెలంగాణ ప్రభుత్వం అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ సమావేశాల్లో రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపీలు మల్లురవి, రఘువీర్‌రెడ్డి, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్‌రెడ్డి, రాష్ట్ర పారిశ్రామిక పెట్టుబడుల విభాగం సీఈఓ జయేశ్‌రంజన్, పారిశ్రామిక, వాణిజ్య విభాగం ప్రత్యేక కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి, కేంద్ర ప్రాయోజిత ప్రాజెక్టుల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, టీబీఐజీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పచ్చజెండా ఊపింది రేవంతే

(మొదటి పేజీ తరువాయి)

ఏపీకి రాసిస్తానంటే తెలంగాణ ప్రజలు ఊరుకోరని, అయినా తెలంగాణ నీటి వినియోగానికి అనుమతిచ్చేందుకు చంద్రబాబు ఎవరని, ఆయనకేం హక్కుందని హరీశ్‌రావు నిలదీశారు. హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. "బనకచర్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తట్టిలేపిందే భారాస. 968 టీఎంసీల వినియోగానికి తెలంగాణలో రూపకల్పన జరిగింది. అందులో 946 టీఎంసీలకు సీడబ్ల్యూసీ, హైడ్రాలజీ క్లియరెన్సులు వచ్చాయి. ఇవి కాకుండా.. సముద్రంలో కలుస్తున్న 3 వేల టీఎంసీల్లో తెలంగాణ వాటా కింద 1,950 టీఎంసీలు కేటాయించాలని కేసీఆర్ డిమాండ్ చేశారు. కృష్ణాలోనూ 763 టీఎంసీలు తెలంగాణకు రావాలని బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపించింది భారాస ప్రభుత్వమే. గోదావరిలో 1,000 టీఎంసీలు, కృష్ణాలో 500 టీఎంసీలు వాడుకునేందుకు తెలంగాణకు అనుమతిస్తే చాలని ఏపీ సీఎం చంద్రబాబును రేవంత్‌రెడ్డి కోరుతున్నారు. ఏపీ ఎన్ని ప్రాజెక్టులు కట్టుకున్నా అభ్యంతరం లేదంటున్నారు. ఇది తెలంగాణకు ద్రోహం చేయడమే. ఒక పక్క కృష్ణాలో 763 టీఎంసీలు కేటాయించాలని ట్రిబ్యునల్ ముందు వాదనలు వినిపిస్తుండగా, 500 టీఎంసీలు చాలని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానిస్తే.. మన వాదనలకు విలువ ఉంటుందా?

### ఎపెక్స్ కౌన్సిల్ వివరాల వక్రీకరణ

గోదావరి నుంచి ఏటా కనీసం 3 వేల టీఎంసీల నీళ్లు సముద్రంలో కలుస్తాయంటూ 60 ఏళ్ల లెక్కలను కేంద్ర జల సంఘమే(సీడబ్ల్యూసీ) వెల్లడించింది. ఇదే విషయాన్ని ఎపెక్స్ కౌన్సిల్ సమావేశంలో కేసీఆర్ చెప్పారు. ఈ నీటిని ఎలా ఉపయోగించుకోవాలనే అంశంపై ఇరు రాష్ట్రాలు కూర్చొని మాట్లాడుకోవాలని, రెండు రాష్ట్రాలకూ ప్రయోజనం చేకూరేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. అసలు బనకచర్లపై ఆనాడు చర్చే జరగలేదు. ఆనాటి సమావేశంలో కేసీఆర్ మరో విషయాన్నీ స్పష్టం చేశారు. గోదావరి-కృష్ణా నదుల అనుసంధానం విషయంలో తెలంగాణను సంప్రదించకుండా.. ఎట్టి పరిస్థితుల్లోనూ ముందుకెళ్లకూడదని, ఒకవేళ వెళ్తే అందుకు తెలంగాణ అంగీకరించదనీ ఆయన కుండబద్దలు కొట్టారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దాచిపెట్టి, వాస్తవాలను వక్రీకరించారు. ఏ ప్రాజెక్టు ఏ బేసిన్ పరిధిలో ఉంటుందో ఆయనకు కనీస అవగాహన లేదని నిన్నటి పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో తెలిసిపోయింది. కేసీఆర్, జగన్‌ల మధ్య సమావేశాల గురించీ రేవంత్ అబద్ధాలు చెప్పారు. ఆ ఎజెండా ఉంటే బయటపెట్టాలి. బేసిన్ వెంట నీళ్లు తేవాలని అప్పుడు అనుకున్నారు. దానివల్ల నాగార్జునసాగర్, శ్రీశైలం పరిధిలో నీళ్లు వస్తాయని కేసీఆర్ ప్రతిపాదించారు. దానికి జగన్ ఒప్పుకోలేదు. దీంతో అది ముందుకుపోలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే శ్రీశైలం రైట్ బ్యాంక్ కెనాల్ లైనింగ్ పనులు ప్రారంభమయ్యాయి. దాన్ని నిలువరించాల్సిన బాధ్యత రేవంత్‌రెడ్డిపై ఉంది. దానిపై ఎందుకు స్పందించరు" అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# భీకర యుద్ధం

టెల్‌అవీవ్/టెహ్రాన్/న్యూఢిల్లీ, జూన్ 19: ఇరాన్ జరిపిన దాడుల్లో ఇజ్రాయెల్‌లోని బీర్షెబాలో ఉన్న అతిపెద్ద(వెయ్యి పడకలు) ఆస్పత్రి సోరొకా దెబ్బతింది. బుధవారం ఈ ఆస్పత్రిలోని ఒక భాగం(సర్జికల్ బ్లాక్)లో ఉన్న రోగులను ఇజ్రాయెల్ ప్రభుత్వం వేరే బ్లాకుకు తరలించింది. సరిగ్గా ఖాళీ చేసిన బ్లాక్‌పై ఇరాన్ క్షిపణులు పడ్డట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస(ఐడీఎఫ్) వెల్లడించింది. ఈ ఆస్పత్రిలో 45 మంది గాయాలపాలవ్వగా.. వేర్వేరు ప్రాంతాల్లో గురువారం జరిగిన దాడుల్లో క్షతగాత్రుల సంఖ్య 200లకు పైగా ఉన్నట్లు వివరించింది. ఆస్పత్రి సమీపంలోని ఓ పాఠశాల, టెల్‌అవీవ్‌లోని ఇజ్రాయెల్ స్టాక్ ఎక్స్‌చేంజ్ భవనంపైనా ఇరాన్ దాడులు జరిగాయి. జనావాసాలను ఇరాన్ టార్గెట్‌గా చేసుకోవడంతో.. ఇజ్రాయెల్ ప్రతిదాడి చేపట్టింది. అరాక్ భారజల రియాక్టర్ ప్రాంగణంలో పనిచేసే కార్మికులు, పరిసరాల్లో ఉండే పౌరులు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలంటూ పర్షియా భాషలో ఐడీఎఫ్ హెచ్చరికలు జారీ చేసింది. గంట తర్వాత ఇజ్రాయెల్ వైమానికదళం భారజల రియాక్టర్‌పై విరుచుకుపడింది.

బుధవారం అర్ధరాత్రి నుంచి ఇరాన్ జరిపిన క్షిపణిదాడుల్లో టెల్‌అవీవ్‌కు భారీ నష్టం జరిగింది. "గురువారం ఉదయం వరకు ఇరాన్ 30 బాలిస్టిక్ క్షిపణులు, 17 యూఏవీలను ప్రయోగించింది. వాటిల్లో ఒక క్షిపణి క్లస్టర్‌బాంబులను జారవిడిచింది. టెల్‌అవీవ్‌లోని జనావాసాలనే ఇరాన్ టార్గెట్‌గా చేసుకుంటోంది. ఈ భూమ్మీద బతకడానికి ఖమేనీ ఏమాత్రం అర్హుడు కాడు" అని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ వ్యాఖ్యానించారు. జనావాసాలు, ఆస్పత్రులను టార్గెట్‌గా చేసుకుంటూ.. ఇరాన్ యుద్ధ నేరాలకు పాల్పడుతోందంటూ మండిపడ్డారు. ఇరాన్ క్షిపణులు గుష్‌డాన్, నెగెవ్, రామత్‌గాన్, హెూలోన్, టెల్‌అవీవ్ ప్రాంతాలను తాకినట్లు ఐడీఎఫ్ తెలిపింది. "సోరొకా ఆస్పత్రి, స్టాక్ ఎక్స్‌చేంజ్ భవనాలకు భారీ నష్టం సంభవించింది. టెల్‌అవీవ్, రామత్‌గన్, హెూలోన్‌లో జనావాసాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. ఈ యుద్ధంలో ఇప్పటి వరకు 5 వేల మంది నిరాశ్రయులయ్యారు. క్షతగాత్రుల సంఖ్య 650కి పెరిగింది" అని వివరించింది.

యుద్ధం ఏడోరోజైన గురువారం ఇరాన్‌లో అరాక్‌లోని భారజల రియాక్టర్ కేంద్రాన్ని, మధ్య, పశ్చిమ టెహ్రాన్‌లలోని ఆయుధ డిపోలు, క్షిపణి లాంచర్లు, ఇతర సైనిక లక్ష్యాలను ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ తెలిపింది. కరాజ్‌లో వైమానిక స్థావరాలపైనా దాడులు జరిగినట్లు ఇరాన్ మీడియా వెల్లడించింది. ఇక ఇజ్రాయెల్ అనుకూల హ్యాకర్ల బృందం 'ప్రిడేటరీ స్పారో' ఇరాన్‌లోని అతిపెద్ద క్రిప్టో కరెన్సీ ఎక్స్‌చేంజ్ 'నోబిటెక్స్'పై పంజా విసిరి.. రూ.785 కోట్లను కొల్లగొట్టింది. కాగా ఇరాన్‌లో 639 మంది మరణించారని, 1,329 మంది క్షతగాత్రులయ్యారని మానవ హక్కుల సంఘాలు వెల్లడించాయి. ఇరాన్‌లో మూడో రోజూ ఇంటర్నెట్ పనిచేయలేదు. యుద్ధాన్ని కవర్ చేస్తున్న జర్నలిస్టులు సైతం వెబ్ ఎడిషన్లకు అప్‌డేట్స్ ఇవ్వలేకపోయారని తెలుస్తోంది.

ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంలో సైనికపరంగా జోక్యం చేసుకోవద్దని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను రష్యా డిమాండ్ చేసింది. ఇరాన్-ఇజ్రాయెల్ నడుమ మధ్యవర్తిత్వానికి తాను సిద్ధంగా ఉన్నానని పుతిన్ పేర్కొన్నారు. అయితే ట్రంప్ దీనిపై స్పందిస్తూ.. ముందు రష్యా, ఉక్రెయిన్‌తో మధ్యవర్తిత్వం జరుపుకోవాలని.. తర్వాత దీని గురించి ఆలోచిద్దామని పుతిన్ కు చెప్పినట్టు పేర్కొన్నారు. ఇక ఇరాన్‌పై తమ మిలటరీ దాడికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యక్తిగతంగా ఆమోదం తెలిపారు. అయితే.. తుది ఉత్తర్వులను ఇంకా విడుదల చేయాల్సి ఉంది. కాగా.. బుషెహర్‌లోని ఇరాన్ అణు విద్యుత్తు కేంద్రంలో రష్యా నిపుణులు, కార్మికులు పనిచేస్తున్నారని, అక్కడ దాడులు వద్దని ఇజ్రాయెల్‌ను రష్యా డిమాండ్ చేసింది. మరోవైపు ఇరాన్ దాడి చేయవచ్చన్న అంచనాల నేపథ్యంలో అమెరికా పశ్చిమాసియాలోని తన బేస్‌లను ఇతర ప్రాంతాలకు తరలిస్తోందంటూ రాయిటర్స్ వార్తాసంస్థ ఓ కథనాన్ని ప్రచురించింది. కాగా, ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్‌కు చెందిన 18 మంది ఏజెంట్లను అరెస్టు చేసినట్లు ఇరాన్ ప్రకటించింది.

### టెహ్రాన్ నుంచి భారత్‌కు చేరిన విద్యార్థులు

ఇరాన్‌లో 10వేల మందిదాకా భారత విద్యార్థులు ఉండగా తొలివిడతలో 'ఆపరేషన్ సింధూ'లో భాగంగా 110 మంది భారత్ చేరుకున్నారు. ఇరాన్ నుంచి రోడ్డు మార్గంలో ఆర్మేనియాకు అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి చేరుకున్నారు. "గగనతలం లో క్షిపణుల వర్షం.. సైరన్ల మోత.. బాంబు పేలుళ్లు..! కళ్ల ముందే దారుణాలు జరిగాయి" అని విద్యార్థులు పేర్కొన్నారు.

# బనకచర్లపై ఢిల్లీ పోతాం.. కేంద్రంతో మాట్లాడుకుంటాం

(మొదటి పేజీ తరువాయి)



ఉపయోగిం చుకోకుండా వదిలేసే నీరు ఆంధ్రప్రదేశ్‌లోకి వస్తుంది. అలా వృథాగా సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే నష్టమేంటి? అంతా తెలుగువాళ్లమే. సమస్యలు ఎందుకు సృష్టిస్తున్నారు? ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో వ్యవహరిద్దాం. మనం, మనం తిట్టుకుంటుంటే కొందరు నాయకులు పబ్బం గడుపుకొంటారు. అంతా కలిసి తెలుగుజాతిని ముందుకు నడిపిద్దాం. ఆకాశమే హద్దుగా అభివృద్ధి చేద్దాం. అవసరమైతే ఇచ్చిపుచ్చుకుందాం. నాగార్జునసాగర్ వద్ద ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పోలీసుల మధ్య గొడవ జరిగినప్పుడు అప్పటి గవర్నర్ నరసింహన్ జోక్యం కోరాం. తాత్కాలికంగా గొడవలు లేకుండా చేశాం. అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి వద్ద సమావేశమయ్యాం. గోదావరిలో నీటిని రెండు రాష్ట్రాల వారూ తీసుకుంటున్నాం. ఎవరికీ నష్టం లేదు. కృష్ణాలో నీరు తక్కువగా ఉంది. కొట్టుకుంటే లాభం లేదు. కేటాయింపుల ప్రకారమే నడుచుకుందామని, ట్రిబ్యునల్ నివేదిక మేరకు చర్యలు తీసుకుందామని నిర్ణయించాం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

తెలంగాణలో శక్తిమంతమైన ఎకోసిస్టమ్.. ఆంధ్రప్రదేశ్‌కు సమయం పడుతుంది 'తెలంగాణ గోల్డ్‌మైన్. అక్కడ శక్తిమంతమైన ఎకోసిస్టమ్ ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి వాతావరణం రావాలంటే సమయం పడుతుంది' అని చంద్రబాబు పేర్కొన్నారు.

### డబుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధి.. అదే మా హామీ

'కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వాలుంటే ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పాం. ఎన్నికల సమయంలో డబుల్ ఇంజిన్ సర్కారు హామీ ఇచ్చాం. మద్దతిచ్చామని అన్నీ మాకే కావాలని డిమాండ్ చేయడం మా విధానం కాదు. రాష్ట్రాభివృద్ధికి కష్టపడతాం.. కేంద్రం నుంచి సహకారం తీసుకుంటాం. బనకచర్లకు వ్యతిరేకంగా తెలంగాణలో భాజపా నేతలు మాట్లాడలేదు. ఎవరికీ అన్యాయం జరగకుండా చేద్దామని చెబుతున్నారు. మేం కూడా అదే చెబుతున్నాం. నేనెప్పుడైనా తెలంగాణపైన గొడవపడ్డానా? అలా గొడవ పడితే ప్రజల్ని మభ్యపెట్టి మోసం చేయడమే. దానివల్ల లాభం లేదు' అని ఆయన చెప్పారు.

# పేదల కలలు నెరవేర్చడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

నిరుపేదలకు 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు చెప్పారు. మొదటి విడతగా 4.5 లక్షల ఇళ్లు కట్టించాలని నిర్ణయించామని తెలిపారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పాలనలో 24 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించినట్లు పేర్కొన్నారు. ఆగస్టు 15 నాటికి భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలన్నింటినీ పరిష్కరించనున్నట్లు చెప్పారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా సర్వేయర్లను ప్రభుత్వం నియమించనుందని పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ దత్తత పేరుతో మాయమాటలు చెప్పి తన స్వార్థం కోసం ఫాంహౌస్‌కు వెళ్లేందుకు వీలుగా వాసాలమర్రిలో ఇళ్లు కూల్చి.. విశాలమైన రోడ్డు వేసుకున్నారని, గ్రామస్థులను ఆగం చేశారని మంత్రి ధ్వజమెత్తారు. ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పి... ఒక్క ఇల్లు కూడా కట్టకుండా ప్రజలను మోసం చేశారని విమర్శించారు. గ్రామానికి 227 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. వాసాలమర్రి వాసులతో సమావేశమైన సందర్భంగా గ్రామానికి చెందిన ఆకుల ఆగమ్మను అన్నివిధాలా ఆదుకుంటానని గతంలో సీఎంగా ఉన్నప్పుడు కేసీఆర్ మాట ఇచ్చారని, దాన్ని నెరవేర్చలేదని మంత్రి విమర్శించారు. ఆగమ్మకు మంత్రి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇందిరమ్మ ఇంటి పట్టా అందజేశారు. అయిలయ్య రూ.లక్ష సాయం అందించారు. కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఛైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, ఆలేరు మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ చైతన్య, కలెక్టర్ హనుమంతరావుతదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు సహకరించినట్లు ఆధారాలేంటి?

(మొదటి పేజీ తరువాయి)

వ్యాపారవేత్తలు, జర్నలిస్టులకు సంబంధించి వందల సంఖ్యలో ఫోన్లపై నిఘా ఉంచడానికి గల కారణాలపై మరోసారి ఆరా తీసింది. మావోయిస్టులకు సహకరిస్తున్నారనే కారణాన్ని చూపి లీగల్ ఇంటర్‌సెప్షన్(ఎల్‌ఐ)కి అనుమతి తీసుకోవడంపై కీలక ప్రశ్నలు వేసింది. ఈ కారణం చూపే తమ నుంచి అనుమతులు తీసుకున్నారని హెూంశాఖ అప్పటి ముఖ్య కార్యదర్శి డా.జితేందర్, నాటి ఇంటెలిజెన్స్ చీఫ్ అనిల్‌కుమార్ లిఖితపూర్వక వాంగ్మూలాలు ఇవ్వడంతో సిట్ దీనిపైనే ప్రశ్నలడిగినట్లు సమాచారం. "మీ బృందం ఎవరిపైన అయితే నిఘా పెట్టిందో వారు మావోయిస్టులకు సహకరించారనేలా ఏమైనా ఆధారాలున్నాయా? రోజుల వ్యవధిలోనే వందల సంఖ్యలో నేతలు, జర్నలిస్టులు కూడబలుక్కుని మావోయిస్టులకు సహకరించారని ఎలా భావించారు? ఒకవేళ మావోయిస్టులకు సహకరించడమే నిజమైతే అందుకు సంబంధించి శాంతిభద్రతల ఠాణాల్లో కేసులెందుకు నమోదు కాలేదు" అని ప్రశ్నించినట్లు తెలిసింది. వీటికి సమాధానాలు చెప్పడంలో ప్రభాకర్‌రావు విఫలమైనట్లు సమాచారం. దర్యాప్తునకు ఆయన సరిగ్గా సహకరించడం లేదనే భావనకు సిట్ వచ్చినట్లు కనిపిస్తోంది. తప్పుడు సమాధానాలు చెబుతున్నారని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ముందు కూడా ఆయన ఇదే తరహాలో సమాధానాలు దాటవేస్తే దర్యాప్తునకు సహకరించడం లేదనే విషయాన్ని సిట్.. సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లే అవకాశం కనిపిస్తోంది. విచారణ క్రమంలో 'ఎమ్మెల్యేలకు ఎర'కు సంబంధించి సైతం ఆయన్ను ప్రశ్నించినట్లు సమాచారం. విచారణ ముగిసిన అనంతరం రాత్రి సుమారు ఏడున్నర గంటల సమయంలో ప్రభాకర్‌రావు తిరిగి వెళ్లిపోయారు. శుక్రవారం ఆయన్ని సిట్ మరోసారి విచారణకు రమ్మంది.

# జస్టిస్ వర్మను తొలగించడమే మేలు

(మొదటి పేజీ తరువాయి)

అగ్ని ప్రమాదం జరిగి భారీగా నగదు కాలిపోయిన విషయం తెలిసిందే. దీనిపై ముగ్గురు న్యాయమూర్తులతో సుప్రీంకోర్టు నియమించిన కమిటీ 10 రోజులపాటు విచారణ జరిపి, 55 మంది సాక్షులను ప్రశ్నించింది. స్టోర్‌రూంతో తనకు సంబంధం లేదని జస్టిస్ వర్మ చెబుతున్నా అది పూర్తిగా ఆయన, లేదా కుటుంబ సభ్యుల నియంత్రణలోనే ఉందని తేల్చింది. తనపై కుట్ర జరుగుతోందని న్యాయమూర్తి చేసిన వాదనను తోసిపుచ్చింది. అసలు ఆయన పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించింది. తమ నివేదిక ఆధారంగా న్యాయమూర్తికి ఉద్వాసన చెప్పాలని భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ఉన్నప్పుడు రాష్ట్రపతికి, ప్రధానికి సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. "సగం కాలిన నగదును మార్చి 15వతేదీ తెల్లవారుజామున న్యాయమూర్తి కుటుంబసభ్యులే తరలించారనడానికి ఆధారాలున్నాయి. ఉన్నత న్యాయస్థానాల న్యాయమూర్తులు అత్యంత నిజాయతీతో ఉండాలని ప్రజలు ఆశిస్తారు. కోర్టులోపలే కాకుండా బయట కూడా వారి ప్రవర్తనను గమనిస్తారు. పనితీరు, వారి ప్రవర్తనపైనే ప్రజా విశ్వాసం ఆధారపడి ఉంటుంది. ఏమాత్రం లోపాలున్నా ప్రజా విశ్వాసం సడలిపోతుంది" అని కమిటీ నివేదిక పేర్కొంది. స్టోర్‌రూంలోని అంతభారీ నోట్లకట్టలకు జస్టిస్ వర్మ ఎలా లెక్కలు చెబుతారు, కాలిన నోట్లను తొలగించింది ఎవరు అని ప్రశ్నించింది. స్టోర్‌రూంపై సీసీటీవీ కెమెరాల నిఘా నిరంతరం ఉంటుందని, భద్రతాసిబ్బంది నియంత్రణలో అవి ఉంటాయని జస్టిస్ వర్మ చేసిన వాదనను కమిటీ తోసిపుచ్చింది.




## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు
- యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్

**నర్సంపేట జూన్ 19: (ప్రజా తీర్పు)**

నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సూచన మేరకు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి,వరంగల్ రూరల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొరవి పరమేష్ ఆదేశాల మేరకు నేడు వరంగల్ ఏం జి ఏం లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్తదానం చేసి యువజన కాంగ్రెస్ నాయకులతో రక్తదానాన్ని చేయించిన నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్, వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల నరేష్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్, నెక్కొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, చెన్నారావుపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, నర్సంపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోంత రంజిత్, యువజన కాంగ్రెస్ నాయకులు ఇజ్జగిరి దిలీప్, చెన్నబోయిన సాయి శ్రావణ్ కుమార్, కోలుగురి కర్ణాకర్, జెట్టి ప్రశాంత్, జెట్టి రాజేంద్రప్రసాద్, సతీష్,తదితరులు పాల్గొన్నారు..



## హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన పెంచేందుకు మిషన్ ఫస్ట్ 95 %-% ముల్కనూర్ లో ప్రత్యేక క్యాంపు

**(ప్రజాతీర్పు విలేకరి) భీమదేవరపల్లి జూన్ 19 :**

తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో "మిషన్ ఫస్ట్ 95" క్యాంపెయిన్ లో భాగంగా ముల్కనూర్ బ్యాంక్ రూరల్ ఉద్యోగులు, హైరిస్క్ వ్యక్తులు మరియు ఇండెక్స్ క్లయింట్లకు హెచ్ఐవి మరియు ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక పరీక్షా శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం "హెచ్ఐవి ఎవరికీ సోకకుండా ఉండాలి" అనే ప్రధాన లక్ష్యంతో చేపట్టబడింది. ఈ క్యాంప్ లో మొత్తం 110 మంది వ్యక్తులకు హెచ్ఐవి పరీక్షలు నిర్వహించబడ్డాయి. క్యాంప్ లో ముల్కనూర్ పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డి, సూపర్వైజర్ రాజయ్య, హెల్త్ అసిస్టెంట్ రాజు, మరియు గవర్నమెంట్ వెటర్నరీ హాస్పిటల్ ఐసిటిసి కౌన్సిలర్ ఆకుల మహేందర్ ముఖ్యపాత్ర పోషించారు. అదేవిధంగా కొయ్యడ లలిత కూడా క్యాంప్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముల్కనూర్ సొసైటీ జనరల్ మేనేజర్ రామ్ రెడ్డి, స్టాఫ్ సభ్యుల సహకారం ముఖ్యంగా నిలిచింది. ఈ సందర్భంగా హెచ్ఐవి పరీక్షల ప్రాముఖ్యత, నిర్ధారణ, చికిత్స అందుబాటు మరియు రోగనిరోధక వ్యవస్థ బలోపేతంపై అవగాహన కల్పించడం జరిగింది.




## రైతులకు బాసటగా రైతు భరోసా

- బుధవారం నాటికీ 156.95 కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో జమ
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్19(ప్రజాతీర్పు):**

వానాకాలం సీజన్ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం క్రమంగా రైతులకు నిధులు అందజేస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.బుధవారం నాటికి నిర్మల్ జిల్లాలో మొత్తం రూ.156.95 కోట్ల రైతు భరోసా నిధులు విజయవంతంగా రైతుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. జిల్లాలో ఉన్న మొత్తం 1,86,400 మంది రైతుల్లో 1,54,195 మంది ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (%ఐదీ%) ద్వారా నిధులు చేరాయని వివరించారు. మిగిలిన రైతులకు త్వరలోనే నిధులు జమ కానున్నట్లు తెలిపారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం ఈ పథక ప్రయోజనమని పేర్కొన్నారు. పెట్టుబడి భారం తగ్గడం వల్ల సాగు పనులను ముందుగానే ప్రారంభించేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారని చెప్పారు. చివరి గుంట భూమి వరకు రైతులకు రైతు భరోసా అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని కలెక్టర్ స్పష్టంచేశారు. పంట ప్రారంభానికి ముందే నిధులు జమ కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.

## ఇజ్రాయెల్లోని మన పౌరులను రప్పించేందుకు నిర్ణయం

ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా తీవ్ర అనిశ్చితి పరిస్థితులు నెలకొనడంతో ఇజ్రాయెల్లో నివసిస్తున్న భారతీయుల భద్రతపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఆ దేశాన్ని వీడాలనుకుంటున్న భారతీయులను స్వదేశానికి రప్పించాలని నిర్ణయించింది. ఇరాన్ క్షిపణులు ఇజ్రాయెల్లోని బీర్షెబాలోని హాస్పిటల్ను ధ్వంసం చేసిన క్రమంలో భారత్ ఈ నిర్ణయం తీసుకుంది. ఆ దేశం నుంచి రావాలనుకునే వారిని తొలుత భూభాగ సరిహద్దుల ద్వారా సురక్షిత ప్రాంతానికి తీసుకుని వెళ్లి, అక్కడి నుంచి విమానాల ద్వారా భారత్కు తీసుకుని వస్తామని విదేశాంగ శాఖ తెలిపింది. ఇప్పటికే ఆపరేషన్ సింధు కింద ఇరాన్లో చిక్కుకుపోయిన మన పౌరులను భారత్కు తీసుకుని వస్తున్నట్లు పేర్కొంది. కాగా, యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయెల్లో నివసిస్తున్న భారతీయులు ఆ దేశ అధికారులు జారీ చేసే సూచనలు, అదేశాలను తప్పక పాటించాలని టెల్ అవీవ్లోని భారత ఎంబసీ సూచించింది.

# బిఆర్ఎస్ పార్టీ నెక్కొండ మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం: ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే పెద్ది




**నర్సంపేట నెక్కొండ మండలం జూన్ 19 (ప్రజా తీర్పు)**

మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతూ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులను వేధిస్తున్నారు ...పోలీసులను అడ్డుపెట్టుకొని బిఆర్ఎస్ పార్టీ ప్రధాన నాయకుల పైన అక్రమ కేసులు,రౌడీ షీట్లు బనాయిస్తున్నారు..నెక్కొండ మండలంలోని పోలీస్ స్టేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు సెటిల్మెంట్ అడ్డాగా మారింది...నెక్కొండ మండలంలో అభివృద్ధి కన్నా అక్రమార్జన కోసమే కాంగ్రెస్ నాయకత్వం పని చేస్తుంది....కాంగ్రెస్ పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతున్న అధికారులను వదిలిపెట్టం. అని తెలిపారు పోలీసుల అక్రమాలపైనా, వేధింపులపైన ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం నేను శాసనసభ్యునిగా నెక్కొండ మండలంలోని ప్రధాన వాగుల పైన కోట్లాది రూపాయల నిధులతో బ్రిడ్జిలను చెక్ డ్యాములు,బీటీ రోడ్లను మంజూరు చేసాను..బ్రిడ్జిలను బీటీ రోడ్లను చెక్ డ్యాములను సిసి రోడ్లను కమిషన్ల కోసం కాంగ్రెస్ నాయకులు అమ్ముకుంటున్నారు.. నెక్కొండ మండలాన్ని అత్యధిక నిధులతో అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే.. గతంలో గెలిచిన శాసనసభ్యులు, ప్రభుత్వాల కన్నా అత్యధిక నిధులు నెక్కొండకు నేనే తీసుకువచ్చాను..రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నెక్కొండ మండలంలో మెజార్టీ స్థానాలలో గెలుస్తుంది.. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి... అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో 6 గ్యారంటీలు 420 హామీల పైన నిలదీయాలి. స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్ల కోసమే రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు.. రైతు భరోసాను ఎన్నికల భరోసాగా మార్చారు రుణమాఫీ పూర్తిగా జరగలేదు..ప్రతి మహిళకు, వృద్ధులకు, రైతులకు బాకీ పడ్డ డబ్బులు చెల్లించిన తరువాతనే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటు అడగాలి..కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమంలో, అభివృద్ధిలో నెక్కొండ మండలం ముందు వరుసలో నిలిచింది.. గెలిచిన ఎమ్మెల్యేకు నెక్కొండ మండల, గ్రామాల ,తండాల అభివృద్ధి పైన విజన్ లేదు కాంగ్రెస్ ప్రభుత్వంలో గత 18 నెలలుగా అభివృద్ధి నిలిచిపోయింది..తండాలకు మంజూరైన బీటీ రోడ్లను,సీసీ రోడ్లను మహిళా సంఘాల భవనాలను, కమ్యూనిటీ హాల్స్ ను,సెంట్రల్ లైటింగ్ పనులను రద్దు చేశారు...బిఆర్ఎస్ పార్టీ ,కెసిఆర్ నాయకత్వంలో నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలంలో గ్రామాలలో తండాలలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలి.... రైతుల కోసం నర్సంపేట నియోజకవర్గనికి ప్రత్యేకంగా నేను తీసుకొచ్చిన వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని కొనసాగించలేనీ దద్దమ్మలు కాంగ్రెస్ నాయకులు..నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించినా.. అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది ,రేవంత్ సర్కార్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది.. నెక్కొండ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంకిత భావంతో పనిచేస్తున్నారు వారికి నా అభినందనలు, కృతజ్ఞతలు మెడికల్ కళాశాల స్థల దాత దొడ్డ మోహన్ రావు మృతి పట్ల మౌనం పాటించి నివలర్పించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు... ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు,పిఎసిఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి, క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు సర్పంచ్లు , ఎంపీటీసీ లు, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా,యూత్ కమిటీ బాధ్యులు, సోషల్ మీడియా ఇన్చార్జిలు,ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.....

# హుస్నాబాద్ పట్టణంలోనీ ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనులను

**జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.**

**సిద్దిపేట జిల్లా( జూన్)ప్రజా తీర్పు ప్రతినిధి,,**



సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. చెరువు ఎఫ్ టి ఎల్ లెవెల్ ప్రకారం హద్దులు వెయ్యాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు తెలిపారు. గ్రనైట్ ఇతరత్రా సామాగ్రి నాణ్యమైన వాడాలని సూచించారు. నిర్ణిత కాలం లోపు సుందరీకరణ పనులు పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. గౌరవెల్లి రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు ప్రాజెక్ట్ స్టేటస్ మరియు నిర్మించాల్సిన డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ మరి వాటికి అవసరమైన భూసేకరణ గురించి వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గౌరవెల్లి ప్రాజెక్టుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ప్రాజెక్ట్ నిర్మాణం దాదాపు పూర్తయినందున డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ నిర్మాణం ద్వారా అయ్యేల భూసేకరణ త్వరగా పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీవో రామ్మూర్తి, ఇరిగేషన్ శాఖ ఈ ఈ రాములు నాయక్, తహసిల్దార్, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మహేశ్వరం ఏఈ చక్రపాణి

- ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసిన జర్నలిస్ట్ శ్రీకాంత్
- ఎన్నో రోజుల నుండి పెద్దపులి నాగారం గ్రామంలో.. కరెంటు సమస్య

**(మహేశ్వరం నియోజకవర్గం ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... ఏడ వార్డు ఆరోవ వార్డు మధ్యలో మూడు స్తంభాలకు గాను గత మూడు సంవత్సరాల నుండి సమస్య ఉందని మహేశ్వరం ఏ ఈ చక్రపాణి దృష్టికి సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ తెలియజేయడం జరిగింది వెంటనే స్పందించిన ఏ ఈ చక్రపాణి తన సిబ్బందితో... ఒకరోజు ముందు లైన్ మెన్ శ్రీనివాస్ ని మరియు బిల్ కలెక్టర్ వెంకటేష్ ని పంపించి అక్కడ ఉన్న సమస్యను గమనించి వెంటనే జూన్ 19 2025 గురువారం రోజున ఆ యొక్క సమస్యకు విముక్తి కల్పించడం జరిగింది వెంటనే స్పందించి కరెంటు సమస్యను తీర్చినందుకు సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది మరియు బస్తివాసులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది

## మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు లోక్సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకల్లో

**(మహేశ్వరం నియోజకవర్గం ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**



మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బడంగ్పేట్ జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో బడంగ్పేట్ నగర పంచాయతీ మాజీ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మరియు రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిగిరింత దయాసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి వేడుకలను జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి గారి చేతుల మీదుగా విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్దబావి సుదర్శన్ రెడ్డి, రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, ఎదుల్ల ప్రతాప్ రెడ్డి, జెల్ల రమేశ్ గౌడ్, పెద్దబావి బాబు, ఇక్కే శ్రీనివాస్, బద్దం రాము గౌడ్, గిరి ముదిరాజ్, సిరిగని సాయి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ రెవెన్యూ సదస్సులు ప్రజలకు భరోసా కలిగిస్తున్నాయి

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్19(ప్రజాతిప్పు):**



భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేపట్టిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులు గ్రామస్తులకు అద్భుత ఫలితాలు ఇస్తున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. గురువారం సారంగాపూర్ మండలంలోని జామ్ గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా పరిష్కారాన్ని ఆశిస్తూ ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు భూభారతి చట్టం మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. ప్రజలంతా గ్రామ రెవెన్యూ సదస్సుల్లో పాల్గొని తమ సమస్యలు తెలియజేయాలని సూచించారు.

కర్షల గుట్ట సర్వే నం.582లో ఉన్న భూ సమస్యలను రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో, వెంటనే స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రెవెన్యూ సదస్సులో రైతులు సమర్పించిన ప్రతి దరఖాస్తుపై రసీదు ఇవ్వాలని, పూర్తి వివరాలు రిజిస్టర్లో నమోదు చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే సర్వేయర్లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి భూ సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల ఆవరణలో పచ్చదనం పెంపొందించాలని, శుభ్రత పట్ల నిరంతర శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వంటగది పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరీక్షించారు. పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్, ఇప్పటి నుంచే లక్ష్యాన్ని ఏర్పరచుకుని బోర్డు పరీక్షలకు సిద్ధం కావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్నట్టుగా ప్రజల్లో విశ్వాసం పెరిగేలా బోధన చేయాలనీ, వందశాతం హాజరు నమోదు కావాలన్నారు. విద్యార్థుల నోటు పుస్తకాలు, యూనిఫాంలు, సైన్సు పరిజ్ఞానాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. పదవ తరగతి విద్యార్థులు అభిలాష్ (నెట్ బాల్), రమ్య (బేస్ బాల్) జాతీయ స్థాయిలో విశిష్ట ప్రదర్శన కనబరిచినందుకు వారిని కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఈఓ రామారావు, ఆర్డీవో రత్నకళ్యాణి, తహసిల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంత్,ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండేక్కిన ఇసుక కంకర ధరలు లబో దిబో అంటున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు

### ఇసుక కంకర సప్లేయిదారుల సిండికెట్

**ప్రజాతీర్పు ప్రతినిధి హుజురాబాద్**

ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైనాయని సంతోషం లో మునిగి తేలిన పేద ల ఆశల పై ఇసుక కంకర స్టీల్ వ్యాపారులు నీళ్లు చల్లారు. వారం రోజుల క్రితం ఉన్న రేట్ల తో పోల్చితే ప్రస్తుతం అదనంగా ఒక్కొక్క ట్రిప్ ఇసుక పై 2500,కంకర ట్రిప్ పై 3000 స్టీల్ పై క్వింటల్ పై 500 పెంచిన వ్యాపారులు ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ను దగా చేసే కార్యక్రమానికిశ్రీకారం చుట్టారు హుజురాబాద్ ప్రాంతం లోనీ వాగుల ద్వారా హుజురాబాద్ పట్టణానికి ప్రతినిత్యం వందలాది ఇసుక ట్రాక్టర్ లు వస్తాయి అయితే అట్టి ఇసుక ట్రాక్టర్ లను స్థానికంగా ఉండే కొందరు వ్యక్తులు తీసుకుని గ్రహ అవసరాలకు తరలిస్తారు, ఇందుకు వారు ఇసుకతెచ్చే ట్రాక్టర్ ల యజమానుల వద్ద రెండు వందల రూపాయలు కమిషన్ తీసుకునే సంప్రదాయం ఉంది అయితే ఎప్పుడయితే ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పొసే కార్యక్రమానికి అధికారులు శ్రీకారం చుట్టిన నాలుగు రోజులకే ఇసుక కంకర వ్యాపారులు సిండికెట్ గా మారి మూడు రోజుల పాటు ఇసుక కంకర సప్లై నీ బంద్ పెట్టి మెటీరియల్ కొరత ను కృత్రిమంగా సృష్టించారు

సరిగ్గా ఇదే సమయములో స్థానిక ఇసుక దళారులను పక్కన పెట్టిన ట్రాక్టర్ యజమానులు డైరెక్ట్ గాఇందిరమ్మ ఇళ్ల లబ్ది దారుల చెంతకే ఇసుక ను ట్రిప్ కు ధర 2500



పెంచి పోస్తున్నారు.

**ఇసుక ధరల పెంపు వెనుక పెద్దలు**

ఇటీవల హుజురాబాద్ లో గృహ నిర్మాణాలు మొదలు పెట్టిన వ్యక్తులలోని కొందరు ప్రముఖ వ్యక్తులు ఇసుక తరలించే ట్రాక్టర్ యజమానులతో మీటింగ్ పెట్టి (ఓ అధికారితో కలసి )ఇసుక ధరలు పెంచుకుని అమ్ముకోనే ముందుకు తమకు ఇసుక విషయంలో సహకరించాలని కోరినట్లు తెలిసింది. ఇట్టి సంప్రదింపులలో కొందరు అధికారులు జోక్యం సైతం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది

**సీపీ,ఏసీపీ ల దృష్టికి ఇసుక కంకర ధరల పెంపు వ్యవహారం ?**

ఒక్కసారిగా ఇందిరమ్మ లబ్ది దారులపై ఇసుక కంకర ధరల భారం మోపే వ్యూహం లో సూత్రదారులు సూత్రదారులున్నారోననే వ్యవహారం పై కరీంనగర్ సీపీ స్థానిక ఏసీపీ ద్రుష్టి పెట్టినట్లు తెలిసింది ప్రతిష్టత్మాకంగా మొదలు పెట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పై ఇసుక భారం పడకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంటే ఇక్కడ మాత్రం ఇసుక కంకర ధరలు ఒక్కో ట్రిప్ పై రెండు మూడు వేలు పెంచడం పై పలువురు ఉన్నతధికారుల దృష్టికి తీసుకెళ్లినాట్లు సమాచారం ఈ నేపథ్యంలో హుజురాబాద్ ప్రాంతములో ఇసుక కంకర రేట్ల పెంచడం పై ఎవరు పాత్రదారులు అనే విషయం పై అరా తీస్తున్నట్లు తెలుస్తోంది కొంత మంది ప్రముఖులు తమ స్వార్థం కోసం ఏకంగా ఇసుక వ్యాపారులను సిండికెట్ చేసారని, పేదలు కట్టుకునే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను దగా చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారానే ప్రచారం జరుగుతుండటం శోచనోయమని చెప్పవచ్చు



# సహాయ ఉపకరణాల దరఖాస్తు గడువు పొడిగేంపు

### జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్

**ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి దండె భూమన్న జూన్ 19, 2025:**

అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు కొరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువును ఈ నెల 18వ తేదీ నుండి 27వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని జిల్లా మహిళ–శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ, తెలంగాణ వికలాంగుల సహాయక సమితి ద్వారా జిల్లాలోని ప్రతి దివ్యాంగుడికి సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుందని, జిల్లాకు 45 రెట్రోఫిట్మెంట్ స్కూటీలు, 14 బ్యాటరీ వీల్ చైర్స్, 18 మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిళ్లు, 1 బ్యాటరీ మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్, 5 హైబ్రిడ్ వీల్ చైర్లు, 14 ల్యాప్ టాప్స్ (డిగ్రీ విద్యార్థులకు), 7 ల్యాప్టాప్స్ (ఉన్నత సాంకేతిక విద్య), 22 టాబ్స్, 2 5జి స్మార్ట్ ఫోన్, 11 చేతి కర్రలు, 3 వీల్ చైర్లు, 1 చెవిటి మిషన్, 6 ట్రై సైకిల్లు, 6 వీల్ చైర్స్, 23 క్రచెస్, 2 చెవిటి మిషన్లు, 23 వాకింగ్ స్టిక్స్, 11 స్మార్ట్ కేన్స్, 11 ఎం. సి. ఆర్. చెప్పల్ మంజూ రయ్యాయని తెలిపారు. అర్హత కలిగిన వికలాంగులు ఆన్లైన్లో %ట్రీజూం:ౖ/ప్రశీఎఎఎం .ఎస్త్రప్త ప్రశీజ.఑అ% లో ఈ నెల 27వ తేదీలోగా పూర్తి వివరాలతో జాగ్రత్తగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు హెల్ప్ లైన్ నం. 155326 లో సంప్రదించాలని, అర్హత గల దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఉదయ్ కిరణ్ టీమ్ సభ్యులు





**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు**

చందానగర్ లో

అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ప్రజల అభ్యున్నతికి పునాది వేసే ప్రజాకేంద్రిత నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు నియోజకవర్గ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ నాయకత్వం లోనిర్వహించబడింది. ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ లో కేక్ కట్ చేసి, జి హెచ్ ఎం సి పారిశుధ్య కార్మికులకు పండ్లు పంపిణీ చేస్తూ వారి సేవలపై కృతజ్ఞత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ తన టీమ్ సభ్యులతో కలిసి పాల్గొని, రాహుల్ గాంధీ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సేవ, న్యాయం, సమానత్వం వంటి విలువలకు నిలబడి, దేశానికి నిజమైన మార్గనిర్దేశకుడిగా రాహుల్ గాంధీ యువతకు ఆదర్శమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ:

?? గాంధీ కుటుంబం దేశానికి అందించిన త్యాగాలు %– % దేశ చరిత్రలో అమోఘమైనవి ?? ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేదలకు ఆశ్రయం కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం సేవా పరంపర ?? సీఎం శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి దిశగా పయనిస్తోంది

ఈ వేడుకల్లో డివిజన్ అధ్యక్షులు, డీసీసీ ప్రతినిధులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, సేవాదళ్ సభ్యులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఐక్యత, ప్రజాసేవ, సమాజపట్ల బాధ్యత అనే విలువలతో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..



**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు**

రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు జగదీశ్వర్ గౌడ్ అద్వర్యంలో చందా నగర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానుల మద్య కేక్ కట్ చేసి,పెద్దలకు పండ్లు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాంద్ర రాంచందర్ గౌడ్, మన్నెపల్లి సాంబశివరావు, సంగారెడ్డి, మియా పూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ దోర్నాల రవికుమార్, సురేష్ యాదవ్, సత్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నవతరం కోరుతున్న నాయకత్వం,( 140 ) కోట్ల ప్రజల ,నమ్మకం రాహుల్ గాంధీ

### జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు...

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్: 19: గురువారం:**

కరీంనగర్ ,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఏ.ఐ.సీ.సీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు, జమ్మికుంట పట్టణంలోని. భవిత వికలాంగుల పాఠశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థిని, విద్యార్థులకు, నోట్ బుక్స్, పండ్లు పంపిణీ చేసి.. యూత్ కాంగ్రెస్ పక్షాన రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ....దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబానికి చెందిన నాయకుడు, (150) ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి నాలుగవ తరం నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిన( 75) యేళ్లలో దాదాపు( 50) సంవత్సరాలకు పైగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిందని అన్నారు. రాహుల్ గాంధీ (2004) సంవత్సరం.లో భారత రాజకీయాల్లోకి ప్రవేశించి ఎం.పీ.గా గెలిచరని రెండు సార్లు ప్రధాన మంత్రి అయ్యో అవకాశం ఉన్న కూడా ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ ను ప్రధాన మంత్రి చేసిన ఘనత రాహుల్ గాంధీ కే దక్కుతుంది అని అన్నారు భారత్ జోడో యాత్ర



కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి పేద ,అట్టడుగు, వెనుకబడిన ప్రజల కోసం ప్రజాస్వామ్యాన్ని తిరిగి పొందడానికి జై భీమ్, జై బాపు, జై సంవిదాన్ అనే కార్యక్రమంతో ప్రజలకు రాజ్యాంగం యొక్క గొప్పతనం తేలవాల్సిన అవసరం ఉందని, దాని కోసం ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. రేపటి ఉజ్వల భవిష్యత్తు కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే నాయకుడు రాహుల్ గాంధీ అని రానున్న రోజుల్లో ఈ దేశ ప్రజల ఆశీర్వాదంతో ఆయనను ప్రధానమంత్రిగా చూడబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగే శ్రీకాంత్, కార్యదర్శి దొడ్డె సంధ్య, పింగిలి చైతన్య, అసెంబ్లీ కార్యదర్శి పాతకాల రమేష్, రోమాల రాజ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు దేవునూరి వినయ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి యేబుషి అజయ్, పైడిపల్లి వెంకటేష్, నాయకులు జావిద్, సూర్య రెడ్డి, ఇల్లందుల శివ, బండి పవన్, అష్రఫ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



# సిపిఐ నాలుగో మహాసభ పోస్టర్ల విడుదల చేసిన కామ్రేడ్ బొంతల లక్ష్మీనారాయణ

**మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 19**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం మాల గురుజాల గ్రామంలో మంచిర్యాల జిల్లా సిపిఐ నాలుగో మహాసభ గోడ పోస్టర్లను విడుదల చేయడం జరిగినది భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భం జిల్లా మహాసభలు జరుపుకుంటున్నాం భారత కమ్యూనిస్టు పార్టీ భూమి కోసం భుక్తి కోసం ప్రజల యొక్క విముక్తి కోసం ఎన్నో ఉద్యమాలు పోరాటలు చేసి దున్నేవారికి భూమి కావాలని పోరాటం చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ ఈ ఎల్లువలో గ్రామస్థాయి మహాసభలు మండల స్థాయి మహాసభలు మరియు జిల్లా స్థాయి మహాసభలు జరుపుకుంటున్నాం పార్టీ సానుభూతిపరులు పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని 21వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు మంచిర్యాల్ ఐబి చౌరస్తా నుండి బాయ్స్ హై స్కూల్ బస్టాండ్ వరకు జరిగే ప్రదర్శనను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పార్టీ అభిమానులకు బెల్లంపల్లి సిపిఐ మండల కార్యదర్శి కామ్రేడ్ బొంతల లక్ష్మీనారాయణ కోరనైనది ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి గోమాస గంగారాం రంగపేట శాఖ కార్యదర్శి జూపాక తిరుమలేష్ కోడి మహేష్ గోమాస దేవయ్య రామటంకి చిన్న బాబు పగిడి విజయ్ గోమాస మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 19**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ గారి ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య ఆధ్వర్యంలో, మన ప్రియతమ నాయకుడు పార్లమెంట్ ప్రతిపక్ష నేత, కాబోయే ప్రధాన మంత్రి రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది, కాంగ్రెస్ నాయకులంతా రాహుల్ గాంధీ గారికి ఆ భగవంతుని దీవెనలతో ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, నిండు నూరేళ్లు చల్లగా వర్ధిల్లాలని దేశంలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు మంచి జరగాలంటే దేశం అభివృద్ధి దిశగా ముందుకు పోవాలంటే తప్పకుండా రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలిచి రాహుల్ గాంధీ గారు ప్రధానమంత్రి కావాలని రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితే అన్ని వర్గాల ప్రజలకు యువతకు దేశం అభివృద్ధి దిశగా ముందుకు వెళుతుందని, దేశ ప్రజలందరూ సంతోషంగా గడుపుతారని, అందుకోసం కష్టపడి కాంగ్రెస్ పార్టీని గెలిపించి తప్పకుండా రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రి చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులంతా కోరుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ శ్రీ నాతరి స్వామి, సీనియర్ నాయకులు ఎం ఏ నయీమ్, రాష్ట్ర మహిళా నాయకురాలు రొడ్డ శారద , మాజీ కౌన్సిలర్ గేల్లీ రాజలింగు, మైనార్టీ నాయకులు నిజాం, ఎస్సీ సెల్ నాయకులు రేగుల రాజలింగు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రెసిడెంట్ సన్నీ బాబు, వైస్ ప్రెసిడెంట్ పోచంపల్లి హరీష్, పట్టణ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ మాసి పట్టణ అధ్యక్షుడు భూపెల్లి రాజేశ్వర్, మాజీ కౌన్సిలర్ కటకం సతీష్, చింతపండు శీను, కొమ్ము సురేష్, సీనియర్ నాయకులు మత్తమారి శ్రీనివాస్, నాయకులు నెల్లి రమేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆసం అఖిల్, నాయకులు రియాజ్,ఖాన్, కిషన్, కనుకుంట్ల రాజేష్, పిల్లి ఆనంద్ , జంగాపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి నిరసన ప్రదర్శన

**ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి దండే భూమన్న 19 జూన్ 2025**

హాజీపూర్ మండల కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేస్తూ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి జిల్లాలో జరిగిన బిసి డిక్లరేషన్ సభలో మేము అధికారంలో వస్తే బీసీ రిజర్వేషన్లు 42% పెంచి వాటిని ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరిస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారం చేపట్టి సంవత్సరం నర అవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్య వైఖరి దాటవేసే ధోరణి అవలంబిస్తుంది జులై లేదా ఆగస్టులో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని పత్రికల ద్వారా ప్రకటనలు ఇస్తుంది దీని వ్యతిరేకిస్తున్నాం రాజ్యాంగంలో ఆర్టికల్ 243 %ఔ% (6) ప్రకారం స్థానిక సంస్థల రిజర్వేషన్లు పెంచి అధికారం ఆయా రాష్ట్రాలకు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి పై నెపం నేడుతుంది దీన్ని ఖండిస్తున్నా%శీ%. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం బీసీ డీక్రరేషన్ల హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు .జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ , సీనియర్ నాయకులు తుమ్ముల మధుసూదన్ ,నాయకులు విజయ్ సమ్ము రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# చమురు ధరల పెంపు.. కేంద్రమంత్రి ఏమన్నారంటే..?

పశ్చిమాసియా దేశాలైన ఇరాన్, ఇజ్రాయేల్ మధ్య యుద్ధం రోజురోజుకు తీవ్రమవుతోంది. ఇరుదేశాలు బాలిస్టిక్ క్షిపణులతో దాడులకు తెగబడుతున్నాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయంగా చమురు ధరలకు రెక్కలు వస్తాయనే వార్తలు వినిపిస్తున్నాయి. అదే జరిగితే భారత్‌లోనూ పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయంటూ వస్తున్న ప్రచారంపై కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ స్పందించారు. ఇరాన్, ఇజ్రాయేల్ యుద్ధం కారణంగా చమురు ధరలపై ప్రభావం పడుతుందని అంగీకరించిన ఆయన.. అయితే ఇప్పటికిప్పుడు వచ్చిన ముప్పేమీ లేదని అన్నారు.



## మైనార్టీ పాఠశాల, కళాశాల లో, విద్యార్థులకు యోగ పై అవగాహన

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్: 19: గురువారం:**

ఆయుష్ కమిషనర్, రీజినల్ డిప్యూటీ డైరెక్టర్, డాక్టర్ ప్రమీలాదేవి, డిపార్ట్మెంట్ అఫ్ ఆయుష్ వారి ఆదేశానుసారం (11 ).వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్బంగా గురువారం రోజున, జమ్మికుంట పట్టణంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల బాలికలకు యోగాసానాల గూర్చి.అవగాహన, యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు, అనంతరం పాఠశాల లోని విద్యార్థులకు ఆయుష్ వైద్య శిబిరం నిర్వహించి, పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రాబోయే వర్షాకాలంలో సంభవించే సీజనల్ వ్యాధులపై, కిటకజనిత వ్యాధులపై అవగాహన కల్పించి, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. వ్యక్తి గత పరిశుభ్రత , పరిసరాల పరిశుభ్రత పై ,విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ టి రవీందర్ రావు, డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ డి సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటర్ ఎ మోహన్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ నదియాఫార్నాజ్, హెల్త్ సూపర్ వైజర్ అరుణ, యోగ ఇన్స్ట్రక్టర్స్ దేవునూరి శ్రీనివాస్, సత్యసాయిలత, రమ, %గూ.చీ.వీ% సరళ. రమ, కళ ఆశా కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.



## అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేను ను కలిసిన అధికారులు, సిబ్బంది

**(పడకంటి శ్రీనివాస్, ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్ జూన్ 19)**

అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేను జిల్లా అధికారులు, తహసిల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. పూల మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీ సీఈవో శ్రీనివాస్, డి ఆర్ డి ఓ శ్రీధర్, డి డబ్ల్యు ఓ సరస్వతి, డివైఎస్ఓ శ్రీనివాస్, బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, మెప్మా పీడీ వేణుమాధవ్, ఎన్ వై కే కోఆర్డినేటర్ రాంబాబు, హౌసింగ్ పిడి గంగాధర్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.



## కష్టజీవుల రాజ్యం రావాలి

**మంచిర్యాల జిల్లా ప్రజాతీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 19**

మంచిర్యాల జిల్లా తాండూర్ సిపిఐ గ్రామ శాఖ ఎన్నిక అనంతరం కొండు బానేష్. సిపిఐ జిల్లా సమితి సభ్యులు మాట్లాడుతూ కష్ట జీవుల రాజ్యం కమ్యూనిస్టు పార్టీతోనే సాధ్యమని పెట్టుబడి దారి సమాజంలో తీవ్ర అసమానతలు లేని సమాజం కష్టజీవుల శ్రామికుల సమాజం ఎర్రజెండాతోనే సాధ్యమని దోపిడీ లేని సమసమాజ స్థాపన కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం అమాయక గిరిజన ఆదివాసులపై హత్యాకాండ కొనసాగిస్తుందని మావోయిస్టులు చర్చలకు ఆహ్వానించిన నేపథ్యంలో వెంటనే మావోయిస్టుల తో చర్చలు జరపాలని పాలకవర్గాలు ప్రజల సమస్యలను పరిష్కారం దిశగా పనిచేయడం లేదని బడా కార్పొరేట్ పెట్టుబడి దారులకు కొమ్ముకాస్తున్నారని ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. సిపిఐ తాండూర్ గ్రామ నూతన కమిటీ ఎన్నిక. ఇందారపు రాజేష్ కార్యదర్శిగా. ఎర్ర మనోజ్ సహాయ కార్యదర్శిగా. కరవే న కళ వతి కోశాధికారిగా. కౌన్సిల్ సభ్యులుగా కర్రం పర్వతాలు. కొమ్మ సుజాత. డబ్బుల పోసక్క. రేణుక. చిర్రం పోసక్క. బీరక్క. రేణుక. తహెర. సబిహ. సన. సఫియా బేగం. గోరి ఆప. దాగం సువర్ణ. కాళీ రాజేష్. సుమలత. సమీన. రిజ్వాన. జోయ. మహేక్. దాగం లక్ష్మి. పితియా. పిట్టల విజయ. పిట్టల లక్ష్మి. దాగం సింధుజ. మెట్టుపల్లి సౌజన్య. మెట్టుపల్లి రామక్క. లక్ష్మి. ఉప్పాల అరుణ. స్వరూప. సల్మా. అబ్బు. ప్రభాకర్. బాబా. నసిరుద్దీన్. అబ్బాస్. మహమ్మద్ అలీ. ఎడ్ల గోపాల్ సిపిఐ తాండూర్ మండల కార్యవర్గ సభ్యులు. కొండ సాయికుమార్ సిపిఐ తాండూర్ మండల కౌన్సిల్ సభ్యులు.



## జి హెచ్ ఎం సి ఎన్నికలలో విజయం కోసం వ్యూహాత్మక కార్యాచరణ కార్యక్రమాలు..

**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు**

మసీద్ బండ లోని బీజేపీ కార్యాలయంలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలోబీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ , కాంటెస్టెడ్ ఎమ్మెల్యే మారబోయిన రవి కుమార్ యాదవ్ ను మర్యాదపూర్వకంగా హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ నాయకులతో కలిసి కలవడం జరిగింది. ఈ సమావేశంలో హఫీజ్ పేట్ డివిజన్ లో నిర్వహించవలసిన బీజేపీ కార్యక్రమాలు , డివిజన్ లోని ప్రజా సమస్యలపై చర్చించడం జరిగింది, రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం వివిధ కార్యక్రమాలు నిర్వహించాలని ,రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని కార్పొరేటర్ గాగెలిపించుకోవాలని రవి కుమార్ యాదవ్ డివిజన్ నాయకులకు తెలపడం జరిగింది,ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ గారు, డివిజన్ సీనియర్ నాయకులు , మాజీ కౌన్సిలర్ వెంకటరమణయ్య , సత్యనారాయణ రాజు,టర్బో శ్రీనివాస్ , పాలెం శ్రీనివాస్ , పవన్ , త్రిపాఠి ప్రసాద్ పాత్ర , శివాజీ , రాజు ముదిరాజ్ , నవీన్ , సురేష్ , రామచంద్ర యాదవ్ , ప్రభాకర్ రెడ్డి మరియు ఇతరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలలో మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనం అమలు చేయాలి

- అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి...
- ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్....




**(ప్రజాతీర్పు ప్రతినిధి జమ్మికుంట): జూన్: 19: గురువారం:**

అఖిల భారత విద్యార్థి సమైక్య ఏ.ఐ.ఎస్.ఎఫ్ ఆద్వర్యంలో గురువారం రోజున, జమ్మికుంట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థిని, విద్యార్థుల, సమస్యలు అడిగి తెలుసుకున్నారు .అనంతరం జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు అధ్యక్షతన జరిగిన ఏ.ఐ.ఎస్.ఎఫ్ మండల ముఖ్య కార్యకర్తల, సమావేశానికి ముఖ్య అతిథిగా ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ హాజరయ్యారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పించాలని జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం, పథకాన్ని అమలు చేయాలని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీక్ష నిర్వహించాలని, కోరారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్, బకాయిలను విడుదల చేయకపోతే మంత్రులను అడ్డుకుంటామని, విద్యార్థులకు ఐదు లక్షల భరోసా కార్డు, ఎలక్ట్రిక్ స్కూటీలు, ఇంకెప్పుడు ఇస్తారని ఏ.ఐ.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.. విద్యా సంవత్సరం ప్రారంభం అయిన నేపథ్యంలో సీ.ఎం రేవంత్ రెడ్డి ,విద్యారంగంపై సమీక్ష చేసి ప్రభుత్వ విద్యాలయాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విద్యారంగం గాడి తప్పిందని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రభుత్వ కళాశాలల్లో సరైన సౌకర్యాలు లేవని, ప్రభుత్వ గురుకులాలకు బెస్ట్ అవైలబుల్ ,పాఠశాలలకు బిల్లులు చెల్లించక ,అందులో చదివే విద్యార్థులు ఇంటి వద్ద ఉండే పరిస్థితి ఉందని, పాఠశాల కళాశాలలో యూనివర్సిటీలలో టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయని, గురుకులాలు, మోడల్ స్కూల్లో కే.జీ.బీ.వీ లలో నాణ్యమైన ఆహారం అందించేందుకు కృషి చేయాలని విద్యార్థులు లేరని సాకుతో ప్రభుత్వం (12).ఎస్సి గురుకుల ఇంటర్ కళాశాలలను మూసివేసే నిర్ణయాన్ని మార్చుకోవాలని, రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తే ఆ పాఠశాల,కళాశాలల గుర్తింపు రద్దు చేసే విధంగా కఠిన చట్టం తేవాలని, ప్రతి ప్రవేట్ విద్యాసంస్థ నిబంధనలు పాటించాలని లేని పక్షంలో ఆ విద్యాసంస్థల ముందు ధర్నాలు చేస్తామని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ బకాయిల విడుదల పై ఇచ్చిన మాట తప్పుతున్నారని తల్లి దండ్రులు అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్ తీసుకున్నారని వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని అన్ని రకాల బకాయిలను విడుదల చేస్తున్న ప్రభుత్వం విద్యార్థుల చదువులకు నిధులు విడుదల చేయకుండా జాప్యం చేయడం సరికాదని, వెంటనే ప్రభుత్వం ఫీజు బకాయిలను విడుదల చేయాలని అన్ని విద్యా రంగ సంస్థలు, ప్రభుత్వ కళాశాలల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వెంకటేష్ డిమాండ్ చేశా రు. ఈకార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.ఎఫ్ మండల నాయ కులు మోరే జగదీష్, దేగాధిష్, శ్రీకాంత్ రమేష్, బన్నీ, మని, భారత్, గణేష్,సంధీప్ ,పాటు. తదితరులు పాల్గొన్నారు.

## కష్టజీవుల రాజ్యం రావాలి



**ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి దండె భూమన్న 19 జూన్ 2025**

మంచిర్యాల జిల్లా తాండూర్ సిపిఐ గ్రామ శాఖ ఎన్నిక అనంతరం కొండు బానేష్. సిపిఐ జిల్లా సమితి సభ్యులు మాట్లాడుతూ కష్ట జీవుల రాజ్యం కమ్యూనిస్టు పార్టీతోనే సాధ్యమని పెట్టుబడి దారి సమాజంలో తీవ్ర అసమానతలు లేని సమాజం కష్టజీవుల శ్రామికుల సమాజం ఎర్రజెండాతోనే సాధ్యమని దోపిడీ లేని సమసమాజ స్థాపన కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం అమాయక గిరిజన ఆదివాసులపై హత్యాకాండ కొనసాగిస్తుందని మావోయిస్టులు చర్చలకు ఆహ్వానించిన నేపథ్యంలో వెంటనే మావోయిస్టుల తో చర్చలు జరపాలని పాలకవర్గాలు ప్రజల సమస్యలను పరిష్కారం దిశగా పనిచేయడం లేదని బడా కార్పొరేట్ పెట్టుబడి దారులకు కొమ్ముకాస్తున్నారని ప్రజా సమస్యలపై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. సిపిఐ తాండూర్ గ్రామ నూతన కమిటీ ఎన్నిక. ఇందారపు రాజేష్ కార్యదర్శిగా. ఎర్ర మనోజ్ సహాయ కార్యదర్శిగా. కరవే న కళ వతి కోశాధికారిగా. కౌన్సిల్ సభ్యులుగా కర్రం పర్వతాలు. కొమ్మ సుజాత. డబ్బుల పోసక్క. రేణుక. చిర్రం పోసక్క. బీరక్క. రేణుక. తహెర. సబిహ. సన. సఫియా బేగం. గోరి ఆప. దాగం సువర్ణ. కాళీ రాజేష్. సుమలత. సమీన. రిజ్వాన. జోయ. మహేక్. దాగం లక్ష్మి. పితియా. పిట్టల విజయ. పిట్టల లక్ష్మి. దాగం సింధుజ. మెట్టుపల్లి సౌజన్య. మెట్టుపల్లి రామక్క. లక్ష్మి. ఉప్పాల అరుణ. స్వరూప. సల్మా. అబ్బు. ప్రభాకర్. బాబా. నసిరుద్దీన్. అబ్బాస్. మహమ్మద్ అలీ. ఎడ్ల గోపాల్ సిపిఐ తాండూర్ మండల కార్యవర్గ సభ్యులు. కొండ సాయికుమార్ సిపిఐ తాండూర్ మండల కౌన్సిల్ సభ్యులు.



## క్యూబా కాలనీవాసులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**(మహేశ్వరం నియోజకవర్గం ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**

మహేశ్వరం నియోజకవర్గంలోని జల్ పల్లి మునిసిపాలిటీ పరిధిలోని క్యూబా కాలనీలో ఎన్నేళ్ళుగా నివసిస్తూ తాము నిర్మించుకున్న ఇళ్లపై భయాందోళనలో ఉన్న నివాసితులకు మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు అండగా నిలిచారు. ఇటీవల హైడ్రా అధికారులు కొందరు కాలనీవాసులకు ఇచ్చిన నోటీసులపై స్పందించిన ఆమె, స్వయంగా క్యూబా కాలనికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా కాలనీవాసుల ఆందోళనను సమీక్షించిన ఎమ్మెల్యే గారు, “ఇవాళ కష్టపడి ఒక్కొక్క రూపాయి కూడబెట్టి నిర్మించుకున్న ఇళ్లు వీరికి జీవనాధారంగా మారాయి. వీళ్లు అక్రమంగా భూమిని ఆక్రమించినవారు కారు. రెక్కాడితే డొక్కాడే జీవితం గడిపే సామాన్య ప్రజల ఇళ్లు కూల్చేయడం అన్యాయం. ఈ చర్యలు మానుకోవాలి” అని హైడ్రా చర్యలను ఖండించారు.తదనంతరం ఎమ్మార్వోతో నేరుగా ఫోన్‌లో మాట్లాడిన ఆమె, కాలనీవాసులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. ప్రజలు గుండె నొప్పితో నివసించకుండా భరోసాతో ఉండేలా చూడటం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఇకపై స్థానికుల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని ఆమె భరోసా ఇచ్చారు. అనంతరం జల్ పల్లి మునిసిపాలిటీ 28వ డివిజన్‌లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్ పనులను కూడా ఆమె పరిశీలించి, పనుల నాణ్యతపై అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి వెంకట రామ్. మాజీ సర్పంచ్ మరియు మాజీ కో ఆప్షన్ సభ్యులు సూర్రెడ్డి కృష్ణారెడ్డి బిఆర్ఎస్ పార్టీ యూత్ పార్కింగ్ ప్రెసిడెంట్ యంజాల అర్జున్ మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్ మరియు నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను గిరిజనులు సద్వినియోగించు కోవాలి



**ఖానాపురం ,జూన్ 19 :(ప్రజా తీర్పు)**

గిరిజనుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డిటిడీఓ ఎస్ ఆర్ పి తెజావత్ గంగయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా ఖానాపురం మండలం మంగళావారిపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో

ప్రధానమంత్రి జన జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఎస్ టి తెగలుకు చెందిన అదివాసీ ,గిరిజనులు తమ నివాస ప్రాంతాలలో అన్ని రకాల ధృవీకరణ పత్రాలు ,ప్రభుత్వ పథకాలు లబ్ధిపొందడానికి ఉద్దేశించి గిరిజన గ్రామాలలో సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆధార్ కార్డు ,రేషన్ కార్డు ,నివాస ,కుల ధృవీకరణ పత్రాలు ,పిఎం మాతృవందనయోజన ,మిషన్ ఇంద్రధనుష్ ,ముద్రయోజన ,కిసాన్ క్రెడిట్ కార్డు ,ఆయుష్మాన్ భారత్ ,టిబి ముక్త అభియాన్ ,పిఎం జన్ ధన్ యోజన ,పీఎం విశ్వకర్మ యోజన, పిఎం కిసాన్ తదితర అంశాలపై గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈసమావేశానికి మంగళావారిపేట పంచాయతీ కార్యదర్శి యుగెందర్ అధ్యక్షత వహించగా,ఎఈఓ అంకూష్ ,లీడ్ బ్యాంగ్ ఉద్యోగి నరేష్ , ఆశాకార్యకర్తలు ,మాజీ ఎంపిటీసీ పూల్ సింగ్ గొంది నాగేశ్వర్ ,గిరిజన ఆదివాసీలు తదితరులు పాల్గోన్నారు.

# డిగ్రీ అడ్మిషన్లు 25 తేదీ వరకు గడువు పెంపు

- రిజిస్ట్రేషన్ లో బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వండి
- డిగ్రీ కొత్త కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి
- అందుబాటులో బీఏ, బీకాం బిఎఫ్ఎస్ఐ, టాక్సేషన్, కంప్యూటర్స్, బీఎస్సీ ఎంపిసి, బి జెడ్ సి కోర్సులు
- ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్



**మంచిర్యాల జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి వి వెంకటేష్ జూన్ 19**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న ఏకైక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడవ విడత డిగ్రీ అడ్మిషన్లు ఈనెల 25వ తేదీ వరకు గడువు పెంచడం జరిగినది అని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. అన్ని హంగులతో కొనసాగుతున్న బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రస్తుత 2025-26 విద్యా సంవత్సరంలో నూతన కోర్సులు ప్రారంభమయ్యాయని, వాటిని సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలని కోరారు. దోస్త్ వెబ్సైట్ ద్వారా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లను అందజేస్తున్నామని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. ఇప్పటికే రెండవ విడత అడ్మిషన్ల ప్రక్రియ పూర్తికాగా.. మూడవ విడత అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని. ఈనెల 25వ తేదీ వరకు కొనసాగుతుందని.. ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ ఎంపీసీ, బి జెడ్ సి కోర్సులతో పాటు ఈ ఏడాది కొత్తగా బీకాం “బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ ఇన్సూరెన్స్”, బీకాం టాక్సేషన్ అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్, దోస్త్ కోఆర్డినేటర్ మేడ తిరుపతి తెలిపారు. డిగ్రీ అడ్మిషన్ దోస్తు సందేహాలకు 9959269975 ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ గారిని సంప్రదించాలని తెలిపారు.

# వీర తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సుగుణమ్మ మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

**శేరిలింగంపల్లి, ప్రజాతీర్పు యంసిపీఐ(యు)జాతీయ కార్యదర్శి మద్ది కాయల అశోక్ ఓంకార్..**



మియాపూర్ లో ప్రశాంత్ నగర్ వారి నివాసంలో యంసిపిఐ (యు )పార్టీ రాష్ట్ర నాయకత్వంతో కలిసి ఆమెకు నివాళులర్పించారు తదంతరం యంసిపిఐ(యు )జాతీయ కార్యదర్శి కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ సుగుణమ్మ తన 15 వ ఏటనే కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం పొంది. నాడు సాగిన దొరలు, భూస్వాములు, పెత్తందార్ల వెట్టిచాకిరి కి వ్యతిరేకంగా బాంచన్ కాల్మొక్తా అనే సామాన్య ప్రజల చే ఆయుధం పట్టించి ఆత్మగౌరవ పోరాటం నిర్వహించి పది లక్షల ఎకరాల భూమిని పంచి , మూడు వేల గ్రామాల్లో గ్రామ రాజ్యాల ఏర్పాటు చేసిన మహత్తర వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రధాన భూమిక పోషించిన నాయకత్వం యొక్క రక్షణ కేంద్రం నిర్వహణ సభ్యురాలు గా ఉండి అనేక సాహస కార్యక్రమాలకు నేతృత్వం వహించిన సుగుణమ్మ కుటుంబం యావత్తు సాయుధ పోరాటవారసత్వం కావటం.ఆ పోరాటంలో అగ్రశ్రేణి పాత్ర నిర్వహిస్తూ ఉన్న కామ్రేడ్ శాఖమూరి వెంకట కృష్ణ ప్రసాద్ ( యస్ వి కే ప్రసాద్) గారిని 1949 లో పోరాట సందర్భంగా నే వివాహం చేసుకున్న వీరు పోరాట విరమణ తరువాత ప్రజా ఉద్యమాల్లో కీలకమైన పాత్ర నిర్వహించారు. శాసనసభ ఎన్నికలలో చెన్నూరు నియోజకవర్గం నుంచి కామ్రేడ్ యస్ వి కే ప్రసాద్ గెలుపొందడం ఆనాటి ఉద్యమ నేతలను ప్రజలు అక్కున చేర్చుకున్న తీరు అమోఘం.1984 ఫిబ్రవరి 18 వ తేదీన వరంగల్ నగరంలో చారిత్రాత్మక మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ( యంసిపి) ఆ తర్వాత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ( యంసిపిఐ) ఏర్పాటు లో వ్యవస్థాపక కామ్రేడ్ సుగుణమ్మ నాటి ఐక్య మహిళా సమాఖ్య తొలి అధ్యక్షురాలు గా బాధ్యతలు నిర్వహిస్తూ 1984 ఆగష్టు మాసంలో నాటి ఉమ్మడి ముఖ్యమంత్రి గా ఉన్న యన్ టి రామారావు ప్రభుత్వం ను నాటి నాదెండ్ల భాస్కరరావు ను అడ్డుపెట్టుకుని గవర్నర్ వ్యవస్తను దుర్వినియోగం చేసి రాంలాల్ అనే గవర్నర్ తో ప్రభుత్వం కూల్చివేత కు పాల్పడగా పార్టీ పిలుపు నందుకొని సాగిన ప్రజాస్వామ్య పునరుద్ధరణ పోరాటంలో పార్టీ రాష్ట్ర కేంద్ర నాయకురాలు గా కామ్రేడ్ సుగుణమ్మ ప్రభుత్వ పునరుద్ధరణ వరకు సాగిన పోరాటం లో మహిళలందరి ని సమీకరించి ఉద్యమించారు. ఇలా ప్రజా ఉద్యమాలలో సముచిత పాత్ర నిర్వహించిన సుగుణమ్మ జూన్ 16 వ తేదీన రాత్రి మరణించటం పట్ల యంసిపిఐ(యు) ప్రధాన నాయకత్వం విప్లవ జోహార్లు అర్పించారు.సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కే.నారాయణ తో కలిసి నివాళులర్పించిన వారిలో యంసిపీఐ(యు) పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గదాగోని రవి, కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, వనం సుధాకర్, పస్కుల మట్టయ్య, గోనె కుమార స్వామి, ఏ.హంసారెడ్డి,పెద్దాపురం రమేష్, తుకారం నాయక్, మంద రవి,కే సుకన్య, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్, తాండ్ర కళావతి, ఇస్లావత్ దశరథ్ నాయక్,పి భాగ్యమ్మ, కర్ర దానయ్య, బి విమల, శివాని తదితరులు ఉన్నారు.




## కాంగ్రెస్ కార్యకర్తలా వ్యవహరిస్తున్న బడంగ్పేట్ మున్సిపల్ కమిషనర్ సరస్వతి బీజేపీ నాయకుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆగ్రహం

**ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టి ప్రైవేట్ వెంచర్‌కు రోడ్డు - పక్కన వదిలేసిన ప్రజల అవసరాలు!**

**(మహేశ్వరం నియోజకవర్గ ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)**

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గాంధీనగర్, శ్రీ మారుతి నగర్, శ్రీ సప్తగిరి కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ సమస్యలు తీవ్రమై ప్రజలు ఎన్నోసార్లు కమిషనర్‌కు వినతులు ఇచ్చినా పట్టించుకోకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. 13 అడుగుల విస్తీర్ణంలో ఉన్న గాంధీనగర్ రోడ్డుపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నా కనీస స్పందన లేకపోవడం శోచనీయమని స్థానికులు వాపోతున్నారు.ఇటు, శ్రీ మారుతి నగర్ మరియు శ్రీ సప్తగిరి కాలనీల్లో రోడ్లు మురుగునీటితో చెదురుమదురుగా ఉన్నాయి. డ్రైనేజీ పూర్తిగా స్తంభించిపోవడంతో స్థానికుల జీవితాలు నరకంగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటు ప్రజల వాహనాలు వెళ్లలేని పరిస్థితుల్లో వదిలేసి, ఇటు కాంగ్రెస్‌కు చెందిన మాజీ మేయర్‌కు చెందిన జనావాసం లేని ప్రైవేట్ వెంచర్ కోసం రూ.50 లక్షలతో రోడ్డులు వేయడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమేనని భాజపా బడంగ్పేట్ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి గారు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ సరస్వతి తీరుపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. "ఇది ఒక పక్షపాత పాలన. అధికారుల విధానంలో తారతమ్యం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజల అవసరాల పట్ల %షిఏజూశ్రీవ్వ అవస్త్రశ్రీఱ-స్త్రవఅషెవ% చూపడం సహించదగినది కాదు. వెంటనే చర్యలు తీసుకోకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం. ప్రజావాణిలో పై అధికారులకు ఫిర్యాదు చేస్తాం" అని రామకృష్ణారెడ్డి గారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి ముచ్చ రాష్ట్ర నాయకులు లాలా సందీప్, వివిధ కాలనీ వాసులు పుల్లయ్య రజనీకాంత్ మహేందర్ రుద్ర నర్సింగ్ రావు అగ్రిసెట్టి సైదులు కొంత మురళీధర్ రెడ్డి తిరుమలేష్ గాంధీనగర్ కాలనీ సంబంధించినటువంటి మహిళలు పాల్గొన్నారు.



## ఇరాన్ నుంచి సురక్షితంగా స్వదేశానికి

యుద్ధంతో అట్టుడుకున్న ఇరాన్ నుంచి తుర్క్‌మెనిస్థాన్, అర్మేనియాకు తరలించిన 110 మంది భారతీయ విద్యార్థులు సురక్షితంగా గురువారం స్వదేశానికి చేరుకున్నారు. ఆపరేషన్ సింధులో భాగంగా వీరిని తుర్క్‌మెనిస్థాన్, అర్మేనియా ప్రభుత్వాల సాయంతో న్యూఢిల్లీకి విమానంలో తీసుకొచ్చినట్టు విదేశాంగ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ తెలిపారు. మరింత మంది భారత విద్యార్థులను ఇరాన్ నుంచి ఖాళీ చేయించి స్వదేశానికి తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకొంటున్నట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు భారత్, తుర్క్‌మెనిస్థాన్, అర్మేనియా ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలిపారు. యుద్ధం సందర్భంగా ఇరాన్‌లో నెలకొన్న భయానక పరిస్థితులను పంచుకున్నారు. వచ్చినవారిలో కశ్మీర్ విద్యార్థులు ఎక్కువగా ఉన్నారు.

## దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం గాంధీలదే: KLR

- ఘనంగా భావిభారత ప్రధాని శ్రీ రాహుల్ జీ జన్మదినం
- తుక్కుగూడ కేఎల్ఆర్ కార్యాలయంలో వేడుకలు

**(మహేశ్వరం నియోజకవర్గం ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**



దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం గాంధీలదేనని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.ఇందిరమ్మ, రాజీవ్ గాంధీల వారసుడు, భావిభారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేఎల్ఆర్ గారి సూచన మేరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో రక్తదానం చేశారు. తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి... కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు.రాష్ట్రంలోనే కాదు... దేశంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే... ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతాయని కిచ్చెన్న అన్నారు.బీజేపీ హయాంలో కేవలం కార్పొరేట్ వ్యవస్థలే బాగుపడుతున్నాయని... బీదవాళ్లకు ఎలాంటి సహాయం, అభివృద్ధి ఫలాలు అందటం లేదని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ, కులగణన చేసి దేశానికే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి గారు ఆదర్శంగా నిలిచారని కేఎల్ఆర్ అన్నారు.కాంగ్రెస్, రాహుల్ గాంధీతోనే దేశానికి సామాజిక న్యాయం అన్ని రంగాల్లో, అన్ని వర్గాలకు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని జైకాంగ్రెస్, జైరాహుల్, జైరేవంత్, జైకేఎల్ఆర్ అంటూ నినాదాలు చేశారు.




## జస్టిస్ వర్మ ఇంట్లో నోట్ల గుట్టలు నిజమే నిర్ధారించిన త్రిసభ్య విచారణ కమిటీ

**విధుల నుంచి తొలగించాలని సిఫార్సు**

ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వర్మ ఇంట్లో భారీగా నోట్ల కట్టలు ఉన్న మాట వాస్తమేనని, ఆయనను విధుల నుంచి తొలగించాలని సుప్రీంకోర్టు నియమించిన త్రిసభ్య కమిటీ సిఫార్సు చేసింది. జస్టిస్ వర్మ నివసిస్తున్న తుగ్లక్ క్రీసెంట్‌లోని అధికారిక గృహంలో మార్చి 14 రాత్రి అగ్నిప్రమాదం జరిగింది. మంటలను ఆర్పడానికి వెళ్లిన అగ్నిమాపక, పోలీసులకు ప్రమాదం జరిగిన స్టోర్ రూమ్‌లో పెద్దయెత్తున నోట్ల కట్టలు కన్పించాయి. అందులో కొన్ని కాలిపోయాయి. ఆ నోట్ల గురించి తనకేమీ తెలియదని, అవి తనవి కావని వర్మ బుకాయించారు. దీనిపై పెద్దయెత్తున మీడియాలో ప్రచారం జరగడంతో కలుగజేసుకున్న సుప్రీం కోర్టు ఆయనను వెంటనే అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసి, ఆయనపై విచారణకు త్రిసభ్య కమిటీని నియమించింది. పంజాబ్ హర్యానా హైకోర్టు చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తుల ప్యానెల్ 10 రోజుల పాటు ఈ విచారణ నిర్వహించింది. ఒక సాధారణ అగ్నిప్రమాదంలా ప్రారంభమైన ఈ సంఘటన ఇప్పుడు న్యాయవ్యవస్థ దుష్ప్రవర్తన, ప్రజల విశ్వాస ఉల్లంఘన అనే అంశాలపై చర్చకు దారితీసింది. తాజాగా ఈ కమిటీ విచారణను పూర్తి చేసి సుప్రీంకోర్టుకు తన నివేదికను సమర్పించింది. నోట్ల కట్టల వ్యవహారంలో జస్టిస్ వర్మ, అతని కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని తన నివేదికలో నిర్ధారించింది.

### ఇంత జరిగినా వర్మ ఫిర్యాదు చేయలేదు

జస్టిస్ వర్మ నివాస గృహంలో పెద్దయెత్తున నోట్ల కట్టలు ఉన్నట్టు పలువురు ప్రత్యక్ష సాక్షులు స్పష్టం చేశారని, దీనికి దృశ్య ఆధారాలు కూడా ఉన్నాయని కమిటీ తెలిపింది. కానీ జస్టిస్ వర్మ ఎప్పుడూ పోలీసులకు ఫిర్యాదు చేయడం కానీ, న్యాయశాఖ అధికారులకు తెలియజేయడం కానీ చేయలేదని విచారణ కమిటీ పేర్కొంది. ఈ విషయంలో జస్టిస్ వర్మ ప్రవర్తన అసహజంగా ఉందని పేర్కొంటూ ఆయనను విధుల నుంచి తొలగించాలని సిఫార్సు చేసింది.

### ఆమోదయోగ్యమైన వివరణ ఇవ్వలేదు..

తమ కమిటీ జస్టిస్ వర్మ కుమార్తె సహా 55 మంది సాక్షులను విచారించిందని, స్టోర్ రూమ్ నేలపై చెల్లాచెదురుగా పెద్దయెత్తున పడి ఉన్న 500 నోట్ల కట్టలు ఉన్నట్టు వీడియోలు, ఫొటోలు వంటి ధ్రువీకరించే సాక్ష్యాలు అగ్నిమాపక, పోలీస్ శాఖల నుంచి సేకరించిందని కమిటీ తెలిపింది. తన ఇంట్లో అంత పెద్దయెత్తున నోట్ల కట్టలు ఎందుకు ఉన్నాయన్న దానిపై ఆయన ఆమోదయోగ్యమైన వివరణ ఇవ్వలేదని, ఆ నోట్ల గురించి తనకు తెలియదనడం నమ్మశక్యంగా లేదని కమిటీ పేర్కొంది. ఒక వేళ ఈ విషయంలో ఆయనపై కుట్ర కనుక జరిగితే జస్టిస్ వర్మ భారత ప్రధాన న్యాయమూర్తికి ఎందుకు ఫిర్యాదు చేయలేదని కమిటీ ప్రశ్నించింది. మంటలను ఆర్పివేసిన తర్వాత స్టోర్ రూమ్‌ను శుభ్రం చేసి, ఆధారాలు లేకుండా చేసిన వారిలో వర్మ కుమార్తె, ఆయన ప్రైవేట్ కార్యదర్శి రాజేందర్ సింగ్ కర్కి ప్రమేయం ఉండొచ్చని కమిటీ అనుమానం వ్యక్తం చేసింది. వర్మపై ఆ ఆరోపణలు వచ్చిన తర్వాత ఆయనను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసిన సీజేఐ ఆయనకు ఎలాంటి న్యాయ విధులను అప్పగించ లేదు. కాగా, తనపై విచారణ జరుగుతున్న క్రమంలో వర్మ తన పదవికి రాజీనామా చేయలేదు.

## అసమానతలు పరిష్కరించకుంటే.. అసలైన ప్రజాస్వామ్యం కాదు: సీజేఐ బీఆర్ గవాయ్

సమాజంలోని అసమానతలను పరిష్కరించకుండా ఏ దేశమూ నిజమైన ప్రగతిశీల లేదా ప్రజాస్వామ్యమైన దేశంగా చెప్పుకోలేదని సీజేఐ బీఆర్ గవాయ్ అన్నారు. దీర్ఘకాలిక స్థిరత్వం, సామాజిక ఐక్యత, సుస్థిరమైన అభివృద్ధిని సాధించడనానికి సామాజిక న్యాయం ఒక ఆచరణాత్మక అవసరమని ఆయన నొక్కి చెప్పారు. 'దేశంలో సామాజిక-ఆర్థిక న్యాయం అందించడంలో రాజ్యాంగం పాత్ర- 75 ఏండ్ల భారత రాజ్యాంగం నుంచి ప్రతిబింబాలు' అంశంపై బుధవారం మిలాన్‌లో జరిగిన ఒక సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఇది కేవలం పునర్విభజన లేదా సంక్షేమానికి సంబంధించిన విషయం కాదని, ప్రతి వ్యక్తి గౌరవంగా జీవించడానికి, దేశ, సామాజిక, రాజకీయ జీవితంలో సమానంగా పాల్గొనడానికి వీలు కల్పించడం గురించి కూడా అని ఆయన అన్నారు. రాజ్యాంగం ప్రజలకు దార్శనికత, నైతిక మార్గదర్శకాన్ని అందించిందని, చట్టం వాస్తవానికి సామాజిక మార్పుకు ఒక సాధనంగా, సాధికారితకు ఒక శక్తిగా, దుర్బల వర్గాలకు రక్షకుడిగా ఉంటుందని చూపించిందని సీజేఐ గవాయ్ పేర్కొన్నారు.

# "ఇందిరమ్మ రాజ్యంలో"నెరవేరుతున్న పేదింటి"కల"

- తెలంగాణలో ఇల్లు లేని కుటుంబాలు ఉండకూడదు
- ఇదే ముఖ్యమంత్రి అంతిమ నిర్ణయం

**తిరునగరి ఆంజనేయ స్వామి ప్రజాతీర్పు ప్రత్యేక ప్రతినిధి హుజురాబాద్**



తెలంగాణ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో సొంత ఇల్లు లేని కుటుంబం అంటూ ఉండకూడదని... ఆర్థిక ఇబ్బందులు వెంటాడుతున్నప్పటికీ స్వంతింటి కల నెరవేర్చడం ద్వారా తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం నెలకొల్పడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ అభ్యున్నతమని... ఆ దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేయడం ప్రారంభించినట్లు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి... యువ నేత ఒడితల ప్రణవ్ బాబు పేర్కొన్నారు. ఏడాదిన్నర క్రితం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అతి ముఖ్యమైన హామీలలో ఇల్లు లేని ప్రతి కుటుంబానికి స్వంతింటిని నిర్మించి ఇస్తామని... స్థలం నుండి ఇల్లు నిర్మించుకునే స్తోమత లేని వారికి ఐదు లక్షల రూపాయలను నిర్మాణం కోసం మంజూరు చేస్తామని... స్థలం లేక అంత్య గృహాలలో నివసిస్తున్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఇస్తామని ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆమెకి ఎట్టకేలకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రారంభంలో ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా నాలుగు లక్షల గృహాలను పేదలకు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని... అందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి ప్రతి సంవత్సరం 3500 గృహాలను మంజూరు చేయాలని నిశ్చయించి ఈ ప్రారంభ సంవత్సరంలో ఇప్పటికే ఈ మేరకు గృహాలను మంజూరు చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల నిర్మాణముగ్గులు పోసి... కొబ్బరికాయలు కొట్టి వాడవాడలా ఇళ్ల నిర్మాణాలను ప్రారంభిస్తున్న ప్రక్రియ ఎక్కడ చూసినను కన్నుల పండుగల కనిపిస్తున్నట్లు ప్రణవ్ పేర్కొన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట వీణవంక హుజురాబాద్ ఇల్లంతకుంట చల్లూరు వావిలాల కమలాపూర్ తదితర ప్రాంతాలలో ఇందిరమ్మ గృహాలు మంజూరైన లబ్ధిదారులు ముగ్గురు పోసుకుని నిర్మాణాలను ఉత్సాహంతో ప్రారంభించుకుంటున్నారని.. నియోజకవర్గంలో ఎక్కడ చూసినను పండుగ వాతావరణం కనిపిస్తోందని... దీనిని బట్టి చూస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏదైనా హామీ ఇస్తే ఖచ్చితంగా ఆ హామీని నెరవేరుస్తుందన్న నమ్మకం అన్ని వర్గాల ప్రజలలో ఏర్పడుతున్నదని ప్రణవ్ బాబు ఈ సందర్భంగా వ్యాఖ్యనించారు. గత వారం రోజులుగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో... వివిధ మండలాల్లో ప్రణవ్ బాబు సుడిగాలి పర్యటనలు చేస్తూ ఇందిరమ్మ గృహాలు నిర్మించుకుంటున్న వారి ప్రాంతాలకు వెళ్లి స్వయంగా తనిఖీలు చేస్తూ... పలు సూచనలు ఇస్తూ... అన్ని విధాలుగా ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని ప్రతి కుటుంబానికి ఆయన భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజు అనగా గురువారం హుజురాబాద్ పట్టణంలోని 15 మరియు 17వ వార్డులలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రణవ్ స్వయంగా పట్టాలు అందజేసి వారిని ఆశీర్వదించారు. అనంతరం నియోజకవర్గం పరిధిలోని కమలాపూర్ మండల కేంద్రంలోని కాసింపల్లిలో ఇందిరమ్మ గృహాలు మంజూరైన తొమ్మిది మంది లబ్ధిదారుల నిర్మాణాలకు ముగ్గురు పోసి కొబ్బరికాయలు కొట్టి... తన చేతుల మీదుగా స్వయంగా ప్రణవ్ బాబు పట్టాలు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ గృహాలు మంజూరైన లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందోత్సాహాలు కనిపిస్తున్నాయని... ఎలాంటి ఆటకాలు లేకుండా త్వరితగతిన గృహాలను నిర్మించుకొని వాటిలో నివసించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుత పార్లమెంట్ సభ్యులైన ఈటల రాజేందర్ అనేక పర్యాయాలు హుజురాబాద్ కమలాపూర్ ప్రాంతాలకు శాసనసభ్యులుగా గెలుపొంది ప్రాతినిధ్యం వహించారని... అలాగే అతి ముఖ్యమైన పదవులను అనుభవించాలని... అయినప్పటికీ హుజురాబాద్ పాత తాలూకాలోని నిరుపేదలు పూరిగుడిసెలలో నివసిస్తున్నప్పటికీ వారి కన్నీళ్లు తుడవలేదని... కేవలం వారి ఓట్ల కోసమే వారిని వాడుకున్నారు తప్ప పేదల సొంతింటి కల నెరవేర్చలేదని ఈటెల రాజేందర్ పేరు ప్రత్యక్షంగా పేర్కొనకుండా పరోక్షంగా ఆయనను దృష్టిలో పెట్టుకొని ప్రణవ్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలిసింది. అలాగే ఎమ్మెల్సీగా.. ప్రభుత్వ విప్పుగా.. ప్రస్తుత శాసన సభ్యునిగా ప్రజా జీవితంలో ఉన్న పాడి కౌశిక్ రెడ్డి సైతం ఏ ఒక్క నిరుపేద కుటుంబానికి సొంత ఇంటిని నిర్మించి ఇవ్వాలనే ప్రయత్నం చేయలేదని విషయాన్ని ఈ సందర్భంగా ప్రణవ్ పరోక్షంగా గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలు... మరి ముఖ్యంగా చెప్పాలంటే ఇప్పుడు ఇద్దరమ్మ గృహాలు మంజూరు కాని వారికి రెండవ విడతలో తప్పనిసరిగా ప్రాధాన్యత ఉంటుందని... ఎవరెన్ని అసత్య ప్రచారాలు చేసినను నమ్మవద్దని... హుజరాబాద్ నియోజకవర్గంలో సొంత ఇల్లు లేని కుటుంబం అంటూ ఉండకుండా చూసుకునే బాధ్యత తనదేనని ఈ సందర్భంగా ప్రణవ్ ప్రకటించారు. అనంతరం మండల పరిధిలోని దేశరాజుపల్లె గ్రామంలో నిర్మిస్తున్న 150 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆయన స్వయంగా పరిశీలించడం జరిగింది. ప్రభుత్వం ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు కింద దేశ రాజ పల్లె గ్రామాన్ని దత్తత తీసుకొని 150 గృహాలను నిర్మిస్తున్న విషయం పాఠకులకు విధితమే. ఈ గృహాలకు సంబంధించిన లబ్ధిదారుల అందరితో స్వయంగా మాట్లాడుతూ గృహాల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయా... జరుగుతున్న పనులకు ఎప్పటికప్పుడు నిధులు విడుదలవుతున్నాయా... పనులలో నాణ్యత ఉంటున్నదా అదే అనేక విషయాలను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. మళ్లీ గృహాల ప్రారంభోత్సవాల కార్యక్రమానికి వస్తానని... మధ్య మధ్యలో ఆకస్మికంగా వచ్చి పనుల తీరును పరిశీలిస్తానని సైతం ప్రాణో ప్రకటించారు. ఈ సందర్భంగా కమలాపూర్ మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన అనేక మంది నాయకులు కార్యకర్తలు స్వచ్ఛందంగా ప్రణాబాబు చేతుల మీదుగా కండువాలు కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి ఆకర్షితులమై ఈ పార్టీలో చేరుతున్నామని వారు పేర్కొన్నారు. కాగా ప్రణవ్ బాబు పాల్గొన్న కార్యక్రమాలలో పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు మహిళా ప్రతినిధులు.. వివిధ అనుబంధ సంస్థల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



# నాట్కో ప్లాంట్‌పై అమెరికా అభ్యంతరాలు

రాష్ట్రానికి చెందిన నాట్కో ఫార్మాకి హైదరాబాద్‌లో ఉన్న యూనిట్‌పై అమెరికా నియంత్రణ మండలి అభ్యంతరాలు వ్యక్తంచేసింది. ఈ నెల 9 నుంచి 19 వరకు నగరంలో ఉన్న యూనిట్‌లో తనిఖీలు చేసిన అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ఏడు అభ్యంతరాలతో ఫామ్-483 జారీ చేసింది.




# ఎల్ఐసీ హెచ్‌ఎఫ్‌ఎల్ వార్షికోత్సవ ఆఫర్

ఎల్‌ఐసీ హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్(ఎల్‌ఐసీ హెచ్‌ఎఫ్‌ఎల్) తన వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. 36వ వార్షికోత్సవం సందర్భంగా గృహ రుణాలు తీసుకునేవారికి ప్రాసెసింగ్ ఫీజును పూర్తిగా ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నెల 1 నుంచి 30 లోపు తీసుకునే గృహ రుణాలపై ఎలాంటి ప్రాసెసింగ్ ఫీజును వసూలు చేయడం లేదని కంపెనీ ఎండీ, సీఈవో త్రిభువన్ అధికారి తెలిపారు. 1989లో ప్రారంభమైన సంస్థ..ఇప్పటి వరకు 34 లక్షల మందికి రూ.3 లక్షల కోట్లకు పైగా గృహ రుణాలు మంజూరుచేసింది.



# రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గినా..

ఎగిసిపడుతున్న ఆహార-ఇంధనేతర ఉత్పత్తుల ధరలే ఆందోళనకరం: క్రిసిల్

కోల్‌కతా, జూన్ 19: వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం గత నెలలో తగ్గుముఖం పట్టడం దేశ ఆర్థిక వ్యవస్థకు శుభ శకునమే అయినప్పటికీ.. ఆహారేతర, ఇంధనేతర ద్రవ్యోల్బణాలు ఇంకా ఎక్కువగానే ఉండటం ఆందోళనకరమేనని ప్రముఖ రేటింగ్స్ ఏజెన్సీ క్రిసిల్ లిమిటెడ్ అభిప్రాయపడింది. మే నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం 2.8 శాతంగానే ఉన్నది. ఆహార ద్రవ్యోల్బణం దిగిరావడం కలిసొచ్చింది. అయితే వరుసగా 4 నెలల నుంచి ఆహార-ఇంధనేతర ద్రవ్యోల్బణాలు 4 శాతంపైనే కదలాడుతుండటం మాత్రం ఆమోదయోగ్యం కాదని క్రిసిల్ అంటున్నది. ఆహార, ఇంధన ఉత్పత్తులు మినహా మిగతా వాటి ధరలు ఎక్కువగా ఉన్నాయని గుర్తుచేస్తున్నది. ఈ పరిస్థితులు ఇలాగే ఉంటే కీలకమైన రిటైల్ ద్రవ్యోల్బణం మళ్లీ విజృంభించే ప్రమాదం ఉందని, ఇదే జరిగితే దేశ ఆర్థిక వ్యవస్థకు ఇబ్బందేనని వ్యాఖ్యానించింది. ద్రవ్యోల్బణం పెరుగుదల దేశంలో బలపడుతున్న డిమాండ్‌కు అద్దం పడుతుందని అంటూనే.. ధరలకు కళ్లెం వేయాల్సిన అవసరం ఉందనీ చెప్తున్నది. కాగా, దేశీయ పరిస్థితుల కంటే అంతర్జాతీయ ఆర్థిక ఒడిదొడుకులే ద్రవ్యోల్బణం పెరుగుదలకు దారితీస్తున్నాయని క్రిసిల్ పేర్కొన్నది.

### బంగారం ధరలపై..

దేశంలో బంగారం ధరలు అంతర్జాతీయ పరిణామాలకు అనుగుణంగా కదులుతున్నాయని క్రిసిల్ తెలిపింది. గోల్డ్ రేట్లపై దేశీయ కారణాల ప్రభావం చాలా తక్కువేనని కూడా పేర్కొన్నది. అయితే రిటైల్ ద్రవ్యోల్బణంలో బంగారం ధరల వాటా 1.1 శాతంగా ఉంటుందన్నది. కానీ ఆహార-ఇంధనేతర ద్రవ్యోల్బణాలపై పసిడి విలువ ప్రభావం ఎక్కువేనని వివరించింది. ఇతర దేశాలతో పోల్చితే భారత్‌లో బంగారం వినియోగం ఎక్కువగా ఉండటమే ఇందుకు కారణంగా పేర్కొన్నది.

### రెండు నెలల కనిష్ఠానికి రూపాయి

రూపాయికి మరిన్ని చిల్లులుపడ్డాయి. వరుసగా మూడోరోజూ గురువారం రూపాయి విలువ 30 పైసలు పడిపోవడంతో రెండు నెలల కనిష్ఠ స్థాయికి జారుకున్నది. ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌కు అనూహ్యంగా డిమాండ్ నెలకొనడం, క్రూడాయిల్ ధరలు భగ్గుమనడంతో రూపాయిపై ప్రతికూల ప్రభావం చూపింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 30 పైసలు పడిపోయి 86.73 వద్ద నిలిచింది. గత మూడు రోజుల్లో 69 పైసలు పడిపోయినట్టు అయింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లు ఒడిదుడుకులకు లోనుకావడం, ఇరాన్-ఇజ్రాయిల్ దేశాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడం కూడా రూపాయిపై ప్రతికూల ప్రభావం పడిందని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు.

# ఇక స్కామర్ల ఆటలు సాగవ్..! భారత్‌లో సేఫ్టీ చార్టర్‌ను లాంచ్ చేసిన గూగుల్..!

భారత్‌లో ఆన్‌లైన్ మోసాలు భారీగా పెరిగాయి. ప్రతిరోజూ వేలాది మంది ఫిషింగ్ వెబ్‌సైట్స్, ఫేక్ యాప్స్, స్కామ్ కాల్స్‌కు బలవుతున్నారు. ఈ క్రమంలో గూగుల్ భారత యూజర్ల కోసం చొరవ తీసుకున్నది. టెక్ కంపెనీ 'గూగుల్ సేఫ్టీ చార్టర్' అనే కొత్త సైబర్ సెక్యూరిటీ గైడ్‌లైన్స్ తీసుకువచ్చింది. ఇంటర్‌నెట్‌ను సురక్షితంగా ఉంచడం, డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌పై నమ్మకాన్ని కొనసాగించడం లక్ష్యంగా పెట్టుకున్నది. గూగుల్ సేఫ్టీ చార్టర్ వాస్తవానికి డిజిటల్ భద్రతా పాలసీ. ఇది ముఖ్యంగా భారతీయ యూజర్లను దృష్టిలో ఉంచుకుని తీసుకువచ్చింది. ఇంటర్నెట్‌ను మరింత సురక్షితంగా మార్చడం, స్కామ్‌లను నుంచి ప్రజలను రక్షించడం. బాధ్యతాయుతమైన డిజిటల్ ఎన్విరాన్‌మెంట్‌ను సృష్టించడం దీని ప్రధాన ఉద్దేశం. ఈ చార్టర్ కింద యూజర్ డేటా భద్రతా, పారదర్శకత, స్పష్టమైన అనుమతి విధానాన్ని అనుసరించే యాప్‌లకు గూగుల్ ప్రాధాన్యం ఇస్తుంది. దాంతో పాటు గూగుల్ ప్లే స్టోర్‌లో నకిలీ, ఆర్థిక మోసాలకు పాల్పడే యాప్స్‌ను సకాలంలో గుర్తించి వాటిని బ్లాక్ చేసే కొత్త వ్యవస్థను గూగుల్ అమలు చేస్తున్నది. దాంతో పాటు సురక్షితమైన బ్రౌజింగ్ కోసం యూజర్లకు ఎప్పటికప్పుడు హెచ్చరికలతో పాటు సూచనలు, సెక్యూరిటీ వార్నింగ్ కూడా పంపుతుంది. భారత్‌లో డిజిటల్ చెల్లింపులు భారీగా పెరిగాయి.

# మళ్లీ స్వల్పంగా తగ్గిన బంగారం.. కిలోకు రూ.1000 తగ్గిన వెండి..!



బంగారం ధరలు కొనుగోలుదారులకు ఊరటనిచ్చాయి. గురువారం సైతం ధర తగ్గుముఖం పట్టింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు తగ్గిన నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రూ.150 తగ్గి తులం రూ.1,00,560కి చేరుకుందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ధ్రువీకరించింది. అలాగే, 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.150 తగ్గి తులం రూ.99,800 పలుకుతోందని పేర్కొంది. మరో వైపు వెండి ధర సైతం భారీగా పతనమైంది. రూ.1000 తగ్గి కిలోకు రూ.1,07,200కి చేరుకుంది. ప్రపంచ మార్కెట్లలో స్పాట్ బంగారం స్వల్పంగా తగ్గి ఔన్సుకు 3,365.90 డాలర్లకు చేరింది. అదే సమయంలో స్పాట్ వెండి ఒక శాతం తగ్గి ఔన్సుకు 36.37 డాలర్లకు పడిపోయింది. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లలో ఎలాంటి మార్పులు చేయలేదని కోటక్ సెక్యూరిటీస్ కమోడిటీ రీసెర్చ్ ఏవీపీ కైనత్ చైన్వాలా తెలిపారు. ఈ నిర్ణయం తర్వాత యూఎస్ డాలర్ బలంగా ఉన్నది. అయితే, బంగారం ధరలు ఔన్సుకు 3,390 డాలర్లకు తగ్గాయి. వడ్డీ రేట్లు తగ్గుతాయని అంచనా వేసినా.. ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను సవరించేందుకు అంగీకరించలేదు. అయితే, యూఎస్ ద్రవ్య విధానానికి సంబంధించిన ఆర్థిక అంచనాలను మాత్రం సవరించింది. జూన్ టీన్త్ (యునైటెడ్ స్టేట్స్‌లో ఫెడరల్ హాలీడే) సందర్భంగా యూఎస్ మార్కెట్లు, బ్యాంకులు గురువారం మూతపడనున్నాయి. యూఎస్ ఫెడరల్ వైఖరి నేపథ్యంలో మార్కెట్‌లో బంగారం హెచ్చుతగ్గులకు గురైందని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ వైస్ ప్రెసిడెంట్, పరిశోధన విశ్లేషకుడు జతిన్ త్రివేది పేర్కొన్నారు. యూఎస్ వడ్డీ రేటు తగ్గింపు మరో ఆరు నెలలు వాయిదా పడిందని.. అయినా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో బంగారానికి డిమాండ్ ఉందని అభిప్రాయపడ్డారు. ఇక హైదరాబాద్‌లో బంగారం ధరలను పరిశీలిస్తే.. 22 క్యారెట్ల ధర రూ.92,650 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి రూ.1,01,080 పలుకుతోందని చెప్పింది. ఇక వెండి ధర కిలోకు రూ.1.22 లక్షలు పలుకుతున్నది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. సెన్సెక్స్ 82 పాయింట్లు డౌన్..



దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప నష్టాల్లో ముగిశాయి. ఉదయం ఫ్లాట్‌గా మొదలైన మార్కెట్లు.. పొద్దంతా ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ఏ దశలోనూ మార్కెట్ కోలుకోలేదు. సెన్సెక్స్ క్రితం సెషన్‌తో పోలిస్తే 81,403.94 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,583.94 పాయింట్ల గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. 81,191.04 పాయింట్ల కనిష్టానికి చేరింది. చివరకు 82.79 పాయింట్లు నష్టపోయి 81,361.87 వద్ద ముగిసింది. నిఫ్టీ 18.80 పాయింట్లు పతనమై.. 24,793.25 వద్ద ముగిసింది. %దాదాపు 928 షేర్లు లాభపడగా.. 2,907 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో టాటా కన్స్యూమర్, ఐషర్ మోటార్, ఎం అండ్ ఎం, విప్రో, డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ లాభాలను ఆర్జించాయి. అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, శ్రీరామ్ ఫైనాన్స్, టెక్ మహీంద్రా, అదానీ ఎంటర్‌ప్రైజెస్ నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ ఒక్కొక్కటి 1.5 శాతం కంటే ఎక్కువగానే పడిపోయాయి. ఆటో మినహా మిగతా రంగాలన్నీ ఐటీ, మీడియా, మెటల్, రియాల్టీ, ఆయిల్, గ్యాస్, ఫార్మా, టెలికాం, పీఎస్‌యూ బ్యాంక్ 0.5-2 శాతం తగ్గడంతో నష్టపోయాయి.

# తక్కువ రేటుకే ల్యాండ్ కొంటున్నారా?.. అసలైన ఓనర్‌ను ఇలా తెలుసుకోండి..



భూమి కొనుగోలు అనేది జీవితంలో తీసుకునే అతి పెద్ద నిర్ణయాల్లో ఒకటి. అయితే, ఈ ప్రక్రియలో మోసాలు, చట్టపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం ఉంది. మీరు కొనుగోలు చేయాలనుకుంటున్న భూమికి అసలైన యజమాని ఎవరో తెలుసుకోవడం అత్యంత కీలకం. ఈ విషయంలో ఎలాంటి సందేహాలు లేకుండా, పూర్తి స్పష్టతతో ముందుకు ఎలా వెళ్ళాలో ఇప్పుడు తెలుసుకుందాం. మీరు ఒక భూమిని కొనుగోలు చేయాలనుకుంటున్నప్పుడు, దాని అసలైన యజమానిని గుర్తించడం చాలా ముఖ్యం. మోసాలను నివారించడానికి, చట్టబద్ధమైన చిక్కులు లేకుండా లావాదేవీని పూర్తి చేయడానికి ఇది కీలకమైన ప్రక్రియ. అసలైన యజమానిని ఎలా తెలుసుకోవాలో ఇక్కడ కొన్ని ముఖ్యమైన మార్గాలు ఉన్నాయి:

### 1. డాక్యుమెంట్ల పరిశీలన

భూమి యాజమాన్యాన్ని ధృవీకరించడానికి అత్యంత ప్రాథమిక మార్గం పత్రాల పరిశీలన. మీరు కింది ముఖ్యమైన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి: సేల్ డీడ్: ఇది భూమి యాజమాన్యాన్ని ఒకరి నుండి మరొకరికి బదిలీ చేసిందని తెలిపే ప్రధాన చట్టపరమైన పత్రం. విక్రేత ప్రస్తుత యజమాని అని, ఆ భూమిపై చట్టబద్ధమైన హక్కులు ఉన్నాయని ఇది నిర్ధారిస్తుంది. గతంలో జరిగిన అన్ని సేల్ డీడ్‌లను (మదర్ డీడ్) కూడా పరిశీలించడం మంచిది. ఎన్‌కంబరెన్స్ సర్టిఫికేట్ : ఈ సర్టిఫికేట్ భూమిపై ఎలాంటి అప్పులు, తనఖాలు, కోర్టు వివాదాలు, లేదా ఇతర ఆర్థిక బాధ్యతలు లేవని ధృవీకరిస్తుంది. గత 13 నుండి 30 సంవత్సరాల వరకు %జుజ% తీసుకోమని సిఫార్సు చేస్తారు. దీన్ని సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం నుండి పొందవచ్చు, తెలంగాణలో ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తు చేసుకోవచ్చు.




# ఏటీఎం ద్వారా పీఎఫ్ విత్‌డ్రా.. ఈ నెలలోనే అందుబాటులోకి..?

ఉద్యోగస్తుల జీవితంలో జీతం పెద్ద పాత్ర పోషిస్తుంది. ఇంటి ఖర్చులను నిర్వహించడానికి, పిల్లల ఫీజులను చెల్లించడంతో పాటు భవిష్యత్తు కోసం కొంత డబ్బును ఆదా చేయడానికి కూడా జీతంపై ఆధారపడుతూ ఉంటారు. భవిష్యత్తు కోసం పొదుపు విషయానికి వస్తే కేంద్ర ప్రభుత్వం దీని కోసం ఒక దృఢమైన వ్యవస్థను సృష్టించింది. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ అంటే ఈపీఎఫ్ఓ ద్వారా ఉద్యోగులు వారి జీతంలో కొంత భాగాన్ని కంపెనీ కొంత భాగాన్ని ప్రతి నెలా జమ చేసే విధంగా చర్యలు తీసుకుంది. అనుకోని ఖర్చుల నేపథ్యంలో ఈ మొత్తాన్ని విత్‌డ్రా చేసుకునే సదుపాయం కూడా ఉంటుంది. ఈపీఎఫ్ఓ ??తన కోట్లాది మంది సభ్యులకు ఒక పెద్ద శుభవార్తను తీసుకువచ్చింది. త్వరలో మీరు ఏటీఎం నుంచి మీ పీఎఫ్ డబ్బును ఉపసంహరించుకునే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈపీఎఫ్ఓ తన కొత్త డిజిటల్ ప్లాట్‌ఫామ్ ఈపీఎఫ్ఓ ??3.0ను ఈ నెలలో, అంటే జూన్ 2025లో ప్రారంభించబోతోందని పలు నివేదికల స్పష్టం చేస్తున్నాయి. ఈ కొత్త వ్యవస్థ కింద పీఎఫ్ ఖాతాదారులు అనేక గొప్ప సౌకర్యాలను పొందుతారు. ఈపీఎఫ్ఓ 3.0 అనేది ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్‌కు సంబంధించిన అప్‌గ్రేడ్ వెర్షన్. ఇది పూర్తిగా డిజిటల్, యూజర్ ఫ్రెండ్లీగా ఉండబోతోంది. ఇప్పటివరకు మీరు పీఎఫ్ డబ్బును ఉపసంహరించుకోవడానికి చాలా శ్రమ పడాల్సి వచ్చేది. ఫారమ్‌లను పూరించడం, పత్రాలను సమర్పించడం, ఆపై డబ్బు ఖాతాలోకి వస్తుందో లేదో చూడటానికి వారాల తరబడి వేచి ఉండాల్సి వస్తుంది. కానీ ఈపీఎఫ్ఓ ??3.0తో ఈ టెన్షన్ అంతా ముగియబోతోంది. పీఎఫ్‌కు సంబంధించిన ప్రతి ప్రక్రియను చాలా సులభతరం చేయడం, మీరు ఇంట్లో కూర్చొని లేదా ఏటీఎంకు వెళ్లి మీ డబ్బును ఉపసంహరించుకోవచ్చు. ఈ వ్యవస్థ హైటెక్ ఐటీ ప్లాట్‌ఫామ్‌పై ఆధారపడి ఉంటుంది. ఇది వేగంగా ఉండడమే కాకుండా పారదర్శకంగా కూడా ఉంటుంది. అంటే మీరు ప్రతి దశ గురించి సమాచారాన్ని పొందవచ్చు.

# స్విస్ బ్యాంకుల్లో భారతీయుల సొమ్ము రూ.37,600 కోట్లు




న్యూఢిల్లీ/జ్యూరిచ్, జూన్ 19: స్విస్ బ్యాంకుల్లో భారతీయుల సొమ్ము గత ఏడాది మూడింతలకుపైగా ఎగిసింది. 2024లో దాదాపు రూ.37,600 కోట్ల (3.5 బిలియన్ స్విస్ ఫ్రాంక్స్)కు చేరినట్టు గురువారం స్విట్జర్లాండ్ సెంట్రల్ బ్యాంక్ విడుదల చేసిన వార్షిక గణాంకాలు చెప్తున్నాయి. 2021 తర్వాత స్విస్ బ్యాంకుల్లో ఇండియన్ మనీ ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. నాడు 14 ఏండ్ల గరిష్ఠాన్ని తాకుతూ 3.83 బిలియన్ స్విస్ ఫ్రాంక్స్‌గా ఉన్నాయి. కాగా, స్థానిక బ్యాంక్ శాఖలు, ఇతర ఆర్థిక సంస్థల్లోకి పెద్ద ఎత్తున నిధులు వచ్చాయని కేంద్ర బ్యాంక్ పేర్కొన్నది. నిజానికి 2023లో నాలుగేండ్ల కనిష్ఠాన్ని తాకుతూ స్విస్ బ్యాంకుల్లో భారతీయుల నగదు నిల్వలు 1.04 బిలియన్ స్విస్ ఫ్రాంక్స్‌కు పడిపోయాయి. ఈ ఒక్క ఏడాదే 70 శాతం క్షీణించాయి. అయితే మరుసటి ఏడాదే తిరిగి సుమారు 2.5 బిలియన్ స్విస్ ఫ్రాంక్స్ పెరగడం గమనార్హం.

### డిపాజిట్లు రూ.3,675 కోట్లు

స్విస్ బ్యాంకుల్లోని భారతీయ కస్టమర్ అకౌంట్లలో డిపాజిట్లు దాదాపు రూ.3,675 కోట్లు (346 మిలియన్ స్విస్ ఫ్రాంక్స్)గా ఉన్నాయి. గతంతో పోల్చితే 11 శాతం పెరిగాయి. అలాగే అక్కడి బ్యాంక్ ఖాతాల్లో ఉన్న మొత్తం భారతీయుల సొమ్ములో ఇది 10 శాతానికి సమానంగా ఉన్నది. ఈ మేరకు స్విస్ నేషనల్ బ్యాంక్ (ఎస్ఎన్‌బీ)కు అక్కడి బ్యాంకులు వివరాలందించాయి. కాగా, స్విస్ బ్యాంకుల్లో భారతీయుల ధనం 2006లో ఆల్‌టైమ్ హైని తాకుతూ దాదాపు 6.5 బిలియన్ స్విస్ ఫ్రాంక్స్‌గా నమోదైంది. ఆ తర్వాత క్రమేణా తగ్గుతూ వచ్చింది. ఈ సొమ్ము వ్యక్తులు, బ్యాంకులు, సంస్థల ద్వారా వచ్చినట్టు ఎస్ఎన్‌బీ తెలిపింది. డిపాజిట్లు 2007 ఆఖర్లో గరిష్ఠంగా రూ.9,000 కోట్ల (2.3 బిలియన్ డాలర్లు)కుపైగా నమోదయ్యాయి. 2018 నుంచి భారత్, స్విట్జర్లాండ్ మధ్య పన్ను సంబంధిత అంశాల్లో ఆటోమెటిక్ సమాచార మార్పిడి ఒప్పందం అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం స్విస్ ఆర్థిక సంస్థల్లో ఉన్న భారతీయులందరి ఖాతాల పూర్తి వివరాలు భారత్‌కు స్విట్జర్లాండ్ చెప్పాల్సిందే.



## ఫైనల్లో ఐదు టీమ్‌లు.. ఆసియాకప్ ఆర్చరీ టోర్నీ

సింగపూర్: ఆసియాకప్ ఆర్చరీ స్టేజ్-2 టోర్నీలో భారత యువ ఆర్చర్ల పతక జోరు దిగ్విజయంగా కొనసాగుతున్నది. గురువారం ఐదు వేర్వేరు టీమ్ విభాగాల్లో ప్రత్యర్థులను చిత్తు చేస్తూ కనీసం రజత పతకాలు ఖాయం చేసుకున్నారు. రెండో సీడ్ భారత పురుషుల రికర్వ్ టీమ్ ఏకపక్షంగా సాగిన సెమీస్‌లో 5-1తో బంగ్లాదేశ్‌ను ఓడించి ఫైనల్లోకి ప్రవేశించింది. విష్ణుచౌదరి, పారాస్ హుడా, జుయల్ సర్కార్‌తో కూడిన భారత త్రయం..బంగ్లాపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. రికర్వ్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్ సెమీస్‌లో వైష్ణవి పవార్, విష్ణు చౌదరి ద్వయం 5-3తో సింగపూర్‌కు చెందిన తబిత లిన్‌యో, యు లాంగ్ జోడీపై గెలిచింది. హెూరాహెూరీగా సాగిన పురుషుల కాంపౌండ్ టీమ్ సెమీస్‌లో భారత త్రయం కుశాల్ దలాల్, గణేశ్ తిరుమూరు, మిహిర్ అపార్ 30-29(షూటౌట్)లో ఆస్ట్రేలియాపై గెలిచి తుదిపోరులో నిలిచారు. మహిళల కాంపౌండ్ టీమ్ ఈవెంట్ సెమీస్‌లో షణ్ముకి , తేజాల్, తనిష్క 230-229తో కజకిస్థాన్‌ను ఓడించింది.



## బెంగళూరులో బిల్లీజీన్ కప్

ప్రతిష్టాత్మక బిల్లీజీన్ కింగ్ కప్ ప్లేఆఫ్స్ మ్యాచ్‌లకు బెంగళూరు ఆతిథ్యమివ్వనుంది. నవంబర్ 14 నుంచి మొదలుకానున్న ప్లేఆఫ్స్‌లో మొత్తం 21 దేశాలు ఏడు గ్రూపులుగా విడిపోయి తలపడనున్నాయి. గ్రూపు-జీలో ఆతిథ్య భారత్‌తో పాటు స్లోవేనియా, నెదర్లాండ్స్ ముఖాముఖి ఆడనున్నాయి. ఇటీవల జరిగిన ఆసియా/ఓషియాన గ్రూపు-1 టైలో అదరగొట్టిన భారత్ టోర్నీ సుదీర్ఘ చరిత్రలో రెండోసారి ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది.

# నిస్సనక సెంచరీ.. శ్రీలంక తొలి ఇన్నింగ్స్ 368/4



గాలె(శ్రీలంక) : బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో ఆతిథ్య శ్రీలంక దీటుగా రాణిస్తున్నది. సొంతగడ్డపై పరిస్థితులను అనుకూలంగా మలుచుకుంటూ బంగ్లా బౌలింగ్‌ను సమర్థంగా నిలువరిస్తున్నది. ఓపెనర్ పతుమ్ నిస్సనక(187) సూపర్ సెంచరీతో కదంతొక్కాడు. గత రెండు సెంచరీలను విదేశీ గడ్డపై కొట్టిన నిస్సనక తొలిసారి స్వదేశంలో సెంచరీ ఖాతా తెరిచాడు. మరో ఓపెనర్ లాహిరు ఉడానా(29) స్వల్ప స్కోరుకే పరిమితమైన నిస్సనక తన నిలకడ కొనసాగించాడు. డబుల్ సెంచరీ దిశగా సాగుతున్న ఈ యువ బ్యాటర్ హసన్ మహమూద్ బౌలింగ్‌లో వెనుదిరిగి టెస్టుల్లో అత్యుత్తమ స్కోరు అందుకున్నాడు. మిడిలార్డర్‌లో సీనియర్ బ్యాటర్ చండిమల్ (54) అర్ధసెంచరీతో ఆకట్టుకోగా, కెరీర్‌లో చివరి టెస్టు ఆడుతున్న మాథ్యూస్ (39) ఫర్వాలేదనిపించాడు. తైజుల్, నయిమ్, మోమినుల్ ఒక్కో వికెట్‌తీశారు. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 484/9 మూడో రోజు బ్యాటింగ్ కొనసాగించిన బంగ్లా 495 స్కోరుకు ఆలౌటైంది.



## గిల్‌కు మద్దతివ్వాలి: సచిన్

న్యూఢిల్లీ: ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భారత్‌కు మెరుగైన అవకాశాలున్నాయని క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ వ్యాఖ్యానించాడు. ఇంగ్లండ్ దిగ్గజ బౌలర్ జేమ్స్ అండర్సన్‌తో కలిసి గురువారం ట్రోఫీని ఆవిష్కరించిన సచిన్ సిరీస్‌పై పలు కీలక విషయాలు పంచుకున్నాడు. 'భారత క్రికెట్ ప్రస్తుతం పరివర్తన దశలో ఉంది. తీసుకునే నిర్ణయాలపై దృష్టి పెడుతూ బయట జరుగుతున్న విషయాలను కొత్త కెప్టెన్ గిల్ మరిచిపోవాలి. భారత కెప్టెన్‌గా తీవ్ర ఒత్తిడి ఉంటుంది. వీటన్నంటిని తట్టుకుంటూ ముందుకు సాగాలి. ప్రత్యర్థిపై ఆధిపత్యం ప్రదర్శించేందుకు వ్యూహాలు రచించాలే తప్ప..డ్రెస్సింగ్ రూమ్ బయట జరుగుతున్న వాటని పట్టించుకోకూడదు. కెప్టెన్‌గా నిరూపించుకునేందుకు గిల్‌కు సమయం ఇవ్వడంతో పాటు అందరూ మద్దతు ఇవ్వాలి. జట్టు ప్రయోజనాలకు అనుగుణంగా కెప్టెన్ నిర్ణయాలు ఉండాలి. అంతేగానీ ఎవరు పడితే వారు చెప్పినట్లు వింటే మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది' అని అన్నాడు.

## శుభారంభం కోసం.. నేటి నుంచి భారత్, ఇంగ్లండ్ తొలి టెస్టు



శుభారంభం కోసం.. నేటి నుంచి భారత్, ఇంగ్లండ్ తొలి టెస్టు భారత క్రికెట్‌లో కొత్త శకం ఆరంభానికి వేళయింది. దిగ్గజాలు విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మ, అశ్విన్ నిష్క్రమణ వేళ అంతగా అనుభవం లేని యువ జట్టుతో బరిలోకి దిగుతున్న భారత్..ఇంగ్లండ్‌తో తొలి టెస్టుకు సై అంటున్నది. లీడ్స్ వేదికగా నేటి నుంచే మొదలయ్యే తొలి టెస్టు ద్వారా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ పోరుకు తెరలేవనుంది. భారత క్రికెట్‌లో కొత్త శకం ఆరంభానికి వేళయింది. దిగ్గజాలు విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మ, అశ్విన్ నిష్క్రమణ వేళ అంతగా అనుభవం లేని యువ జట్టుతో బరిలోకి దిగుతున్న భారత్..ఇంగ్లండ్‌తో తొలి టెస్టుకు సై అంటున్నది. లీడ్స్ వేదికగా నేటి నుంచే మొదలయ్యే తొలి టెస్టు ద్వారా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ పోరుకు తెరలేవనుంది. రోహిత్ నుంచి పగ్గాలు అందుకున్న శుభ్‌మన్‌గిల్ సారథ్యంలో టీమ్‌ఇండియా బరిలోకి దిగుతుంటే 'బజ్‌బాల్' లక్ష్యంగా స్టోక్స్‌సేన సవాల్ విసురుతున్నది. సొంతగడ్డపై సత్తాచాటేందుకు ఇంగ్లిష్ జట్టు ఉవ్విళ్లూరుతుంటే యువకులు, అనుభవజ్ఞుల మేళవింపుతో టీమ్‌ఇండియా దీటైన పోటీనివ్వాలన్న పట్టుదలతో ఉంది. అండర్సన్-సచిన్ ట్రోఫీగా మారిన చారిత్రక పటౌడీ టోర్నీలో శుభారంభం ఎవరిదో త్వరలో తేలనుంది.



## అందాల చందమామ కాజల్ అగర్వాల్ పుట్టిన రోజు.. తల్లైనా తగ్గని సోయగం

అందాల చందమామ కాజల్ అగర్వాల్ పుట్టిన రోజు నేడు.. ఒకానొక సమయంలో స్టార్ హీరోయిన్ గా రాణించింది. ప్రస్తుతం రీఎంట్రీతో వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది. తెలుగులో ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించిన కాజల్ అగర్వాల్. టాలీవుడ్ లో దాదాపు అందరు స్టార్ హీరోలతో సినిమాలు చేసింది. సీనియర్ హీరోల దగ్గర నుంచి యంగ్ హీరోల వరకు అందరికి జోడీగా నటించింది కాజల్ అగర్వాల్. తెలుగులోనే కాదు తమిళ్ లోనూ సినిమాలు చేసి ప్రేక్షకులను మెప్పించింది ఈ చిన్నది. అక్కడ కూడా స్టార్ హీరోల సినిమాల్లో మెరిసింది. అలాగే ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది ఈ వయ్యారి భామ. ఇక ఈ అమ్మడు పెళ్లి తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత కాజల్ అగర్వాల్ తిరిగి సినిమాల్లో బిజీగా మారింది. నటసింహం నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి సినిమాలో హీరోయిన్ గా చేసింది కాజల్. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. అలాగే సత్యభామ అనే లేడీ ఓరియెంటెడ్ సినిమాలోనూ నటించింది ఈ అమ్మడు. ఈ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొన్నామధ్య ఈ సినిమా ఓటీటీలోకి వచ్చింది. ఇటీవలే సికిందర్ అనే సినిమాలో గెస్ట్ రోల్ లో మెరిసింది. ఇదిలా ఉంటే సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటుంది. పెళ్లైన తర్వాత కూడా ఈ అమ్మడు తన గ్లామర్ తో ఆకట్టుకుంది. కాగా కాజల్ ప్రస్తుతం రామాయణం సినిమాలో నటిస్తుందని టాక్. సోషల్ మీడియాలో రెగ్యులర్ గా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తుంది. తాజాగా బ్లాక్ కలర్ డ్రస్ లో అదరగొట్టింది కాజల్.. ఈ ముద్దుగుమ్మ లేటెస్ట్ పిక్స్ పై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.



## వరుస షూటింగ్స్‌తో బిజీ బిజీ.. బిగ్ డెసిషన్ తీసుకున్న పవన్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ స్పీడు పెంచారు. వరుస షూటింగ్స్‌తో బిజీ బిజీగా ఉన్నారు. ఆల్రెడీ కమిట్ అయిన సినిమాలను వీలైనంత త్వరగా ఫినిష్ చేసే పనిలో ఉన్నారు. అందుకే ఓ వైపు షూటింగ్స్ మరో వైపు పోస్ట్ ప్రొడక్షన్స్ వర్క్స్‌కు టైమ్ ఇస్తున్నారు. తాజాగా ఉస్తాద్ భగత్‌సింగ్ విషయంలోనూ బిగ్ డెసిషన్ తీసుకున్నారు పవన్. లాంగ్ బ్రేక్ తరువాత సినిమాల మీద దృష్టి పెట్టిన పవన్ కల్యాణ్, వరుస షూటింగ్స్‌తో బిజీగా ఉన్నారు. ఆల్రెడీ హరి హర వీరమల్లు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ కూడా కంప్లీట్ చేసేశారు. ఓజీ షూటింగ్‌కు గుడ్‌బై చెప్పేశారు. ఇప్పుడు ఉస్తాద్ భగత్‌సింగ్ మీదే ఫుల్ ఫోకస్ పెట్టారు పవన్.రీసెంట్‌గా ఉస్తాద్ సెట్‌లో అడుగుపెట్టిన పవర్ స్టార్, బ్రేక్ లేకుండా షూటింగ్‌లో పాల్గొంటున్నారు. జూలై ఫస్ట్ వీక్ వరకు జరిగే షెడ్యూల్‌తో దాదాపు షూటింగ్ పూర్తి చేసేలా ప్లాన్ చేస్తున్నారు. ఆ తరువాత మిగిలిన ప్యాచ్ వర్క్ కూడా అదే నెలలో పూర్తి చేయాలన్నది పవన్ ప్లానింగ్. పొలిటికల్ కమిట్మెంట్స్ ఏ మాత్రం డిస్టబ్ అవ్వకుండా సినిమా షెడ్యూల్స్ ప్లాన్ చేసుకుంటున్నారు పవర్ స్టార్. మరో వైపు పవన్ కొత్త సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్న న్యూస్ టాలీవుడ్ సర్కిల్స్‌లో తెగ హల్‌చల్ చేస్తోంది. కోలీవుడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ సముద్రఖనితో సినిమా చేసేందుకు పవన్ రెడీ అవుతున్నారన్నది ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్న నయా అప్‌డేట్. పవన్ మరో మూవీకి ఓకే చెప్పారన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదంటోంది ఆయన టీమ్.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020